రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు

RNI.No.TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక

రిపోర్టర్లు కావలెను

పాఠకుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతవంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు మండల నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 54 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శనివారం 27 సెప్టెంబర్ 2025 పేజీలు 8 వెల 5.00

## హైదరాబాద్ వర్షానికి
# మూసీకి వరద

### - మూసారాంబాగ్ వద్ద రాకపోకలు నిషేధం
### - మంచిరేవుల వద్ద నిలిచిపోయిన రాకపోకలు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 26 : నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం మరోసారి భారీ వర్షం కురియడంతో పలు ప్రాంతాల్లో నగర వాసులు తడిసి ముద్దయ్యారు. వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బేగంబజార్, కోఠి, నాంపల్లి, హిమాయత్ నగర్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. జంటజలాశ

2 లో

## చాకలి ఐలమ్మ, మన్మోహన్‌లకు
# సిఎం నివాళి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 26 : తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఆమె పోరాటం తెలంగాణ ఉద్యమానికి స్ఫూరతి అని కొనియాడారు. ఆమె జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే దివంగత ప్రధాని మన్మోహన్‌కు సిఎం నివాళి అర్పించారు. ఆయన జయంతి సందర్భంగా మన్మోహన్‌ను తలచుకున్నారు. ఆర్థికవేత్తగా, సంస్కర్తగా మన్మోహన్ సేవలు చిరస్మరణీయమని అన్నారు.

## భారీ వర్షాలపై
# సిఎం రేవంత్ సమీక్ష

### - అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశం

(ఆకాంక్ష న్యూస్)





హైదరాబాద్, సెప్టెంబర్ 26 : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమ త్తంగా ఉండాలని ఉన్నతాధి కారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ మహానగరం తోపాటు– రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాల యంలో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు– వివిధ శాఖల ఉ

2 లో

# చాకలి ఐలమ్మకు కెసిఆర్ నివాళి




(ఆకాంక్ష న్యూస్)

గజ్వేల్, సెప్టెంబర్26 :పాలకులు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను అటు న్యాయస్థానాల్లో ఇటు క్షేత్ర స్థాయిలోనూ పోరాడి గెలవాలనే ప్రజాస్వామిక స్ఫూర్తిని చిట్యాల ఐలమ్మ తెలంగాణ సమాజానికి అందించింది అని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చిట్యా(చాకలి)ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని కేసీఆర్ స్మరించుకున్నారు. నాటి రాచరిక పాలనలో, భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థ మీద ఐలమ్మ చేసిన పోరాటం.. తెలంగాణ మహిళా చైతన్యానికి బహుజన వర్గాల ప్రజాస్వామిక, ఆత్మగౌరవ పోరాట పటిమకు నిదర్శనం అన్నారు. ఎక్కడా రాజీ పడకుండా, సబ్బండ వర్గాల అభ్యున్నతి సంక్షేమమే ప్రధానంగా గత పదేండ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో అమలు చేసిన విధానాలను, పథకాలను కొనసాగించడం ద్వారా మాత్రమే చాకలి ఐలమ్మకి మనమందించే ఘన నివాళి అని కేసీఆర్ స్పష్టం చేశారు.

## రాష్ట్రానికి
# భారీ వర్షం హెచ్చరిక

### - అప్రమత్తం అయిన ప్రభుత్వం
### - అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్26 :రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లతో పాటు సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. భారీ వర్షాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు మంత్రి గారు శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ జితేందర్‌తో కలిసి కలెక్టర్లు, ఎస్పీలు, హైడ్రా, జీహెచ్‌ఎంసీ అధికారులతో –టెలీకాన్ఫరెన్స్

2 లో

## ఓజి సినిమా టిక్కెట్
# ధరలపెంపు వీల్లేదు

### - సింగిల్ జడ్జి ఆదేశాలను సమర్థించిన హైకోర్టు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్26 : పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన 'ఓజీ' మూవీ టికెట్ ధరల పెంపుపై తెలంగాణ హైకోర్టు షాక్ ఇచ్చింది. టిక్కెట్ ధలు పెంచేందుకు నిరాకరించింది.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ఓజీ సినిమాకు తెలంగాణ హైకోర్టు మరోసారి షాకిచ్చింది. రివ్యూ తర్వాత కూడా పెంపునకు న్యాయస్థానం అంగీకరించలేదు. 'ఓజీ' బెనిఫిట్ షోలకు, ఆ సినిమా టికెట్ రేట్లను పెంచుకునేందుకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ గతంలో హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులే కొనసాగుతాయని స్పష్టం చేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులే అక్టోబర్ 9వ తేదీ వరకు కొనసాగుతాయని హైకోర్టు స్పష్టం చేసింది.

టికెట్ రేట్లు– ఎందుకు పెం

2 లో

## రేవంత్ వైఖరి వల్లనే
# ఎల్ అండ్ టి నిష్క్రమణ

### - మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 26 : సిఎం రేవంత్ వైఖరి వల్ల్నే ఎల్ అండ్ టి మెట్రోను వదులుకుందని కెటిఆర్ అన్నారు. అనేక కష్టాలు ఎదుర్కొని ఎల్ అండ్ టీ .. మెట్రోను నడిపింది. దాని నిష్క్రమణ రాష్ట్ర ప్రభుత్వానికి మాయని మచ్చ. పెట్టుబడిదారులను సాక్షాత్తూ ముఖ్యమంత్రే బెదిరిస్తున్నారు. నియంతలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ మెట్రోకు మంచి డిమాండ్ ఉండేదని, తాము దిగిపోయే నాటికి దేశంలోనే రెండో అతిపెద్ద వ్యవస్థగా ఉందని కేటీఆర్ అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడే ఎయిర్‌పోర్టు మెట్రోకు కూడా శంకుస్థాపన చేసినట్లు– చెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన

2 లో



## మహిళలతో పెట్టుకుంటే
# అంతే సంగతులు

### - కెటిర్ తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క
### - రవీంద్రభారతిలో బతుకమ్మ ఉత్సవాలకు హాజరు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,సెప్టెంబర్26 : మహిళలతో పెట్టుకున్న వారు ఎవరూ బాగుపడరని మంత్రి సీతక్క హెచ్చరించారు. సొంత ఇంట్లో ఆడపడచుకు న్యాయం చేయలేని వారు తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం గాంధీ భవన్ లో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. సొంత ఇంటి ఆడబిడ్డను గోస పెడుతున్నారని.. మాజీ మంత్రి కేటీఆర్ కు ఇది తగునా..? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేపడుతున్న మహిళా సంక్షేమ కార్యక్రమాల్లో మహిళా కాంగ్రెస్ భాగస్వామ్యం కానుందని ఉద్ఘాటించారు.

మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తామని చెప్పుకొచ్చారు. మహిళలకు ఉచిత బస్సు

2 లో

# కిషన్ రెడ్డి చేసిందేమిటో చర్చకు సిద్ధం

### - మహేశ్ కుమార్ గౌడ్

(ఆకాంక్ష న్యూస్)



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముద్దాయిగా నిరూపించబడ్డారని శిక్ష తప్పదని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫార్ములా– ఈ కార్ రేసులో కెటిఆర్ తప్పు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మూసి సుందరీకరణను బిఆర్ఎస్‌తో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దు అని సూచించారు. తెలంగాణకు కిషన్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. కేంద్రం దగ్గర బిసి బిల్లు ఎందుకు పెండింగ్ లో ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రయత్నిస్తే బిసి బిల్లు ఆమోదం పొందుతుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# బసరత్ ఖాన్ ఇళ్లల్లో ముగిసిన ఇడి సోదాలు

### - ఇడి సోదాను స్వాగతించిన బండి సంజయ్

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, సెప్టెంబర్ 26 : నగరంలో లగ్జరీ కార్ల విక్రయాల డీలర్ బసరత్ ఖాన్ ఇల్లు, కార్యాలయంతో పాటు– అతని స్నేహితుల ఇళ్లలో ఈడీ సోదాలు ముగిశాయి. దాదాపు 6

2 లో



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

### - బిఆర్ఎస్ అభ్యర్థిగా గోపీనాథ్ సతీమణి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్26 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని భారత రాష్ట్ర సమితి ప్రకటించింది. ఇటీవల మృతిచెందిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. ఈ

2 లో

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

**- తడిసి ముద్దయిన నగరం - ఇబ్బందులు పడ్డ నగర వాసులు**

**- పటాన్‌చెరు వద్ద హైవేపై నిలిచిన ట్రాఫిక్ - కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్**

హైదరాబాద్, సెప్టెంబర్ 26 : హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. శుక్రవారం కూడా భారీ వర్షం కురుస్తుండటంతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు విభాగం అప్రమత్తమైంది. ట్రాఫిక్ సమస్యలు, ప్రజల భద్రతా దృష్ట్యా వివిధ కంపెనీలకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని సూచించింది. పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించాలని కోరింది. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. మరోవైపు హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో పలుచోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఛత్రినాక, తార్నాక, హబ్సిగూడ, నాచారం, కూకట్‌పల్లి, జేఎన్టీయూ, నిజాంపేట్, ప్రగతినగర్, ఆల్విన్ కాలనీ, చార్మినార్, యూకత్‌పురా, ఓయూ క్యాంపస్, హైదర్‌నగర్, బాచుపల్లి, వివేకానంద నగర్, చార్మినార్, చాంద్రయణగుట్ట, బహదూర్‌పురా, లాలాపేట్, మల్లాపూర్, ఉప్పుగూడ, బార్కస్, బషీర్‌బాగ్, అబిడ్స్, కోఠి సహా పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. మియాపూర్ మంజీరా పైపులైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మైహోం మంగళ మార్గంలో రైల్వే అండర్ పాస్‌లోకి వరదనీరు చేరింది. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మియాపూర్ మంజీరా పైపు లైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మై హోం మంగళ మార్గంలో రైల్వే అండర్‌పాస్‌ను పరిశీలించారు. ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో గురువారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి 65వ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్ వద్ద నుంచి రుద్రారం వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సంగారెడ్డి నుంచి ఇస్నాపూర్ వరకు రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వరద నీటిలో వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. దీంతో కార్యాలయాలకు వెళ్లాల్సిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే



అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

## బసరత్ ఖాన్ ఇళ్లల్లో ముగిసిన ఇడి సోదాలు

మొదటిపేజీ తరువాయి

గంటలకు పైగా అధికారులు సోదాలు నిర్వహించారు. ఫెమా ఉల్లంఘన కేసులో బసరత్ ఖాన్‌ను ఇప్పటికే అహ్మదాబాద్ ఈడీ అధికారులు అరెస్టు చేశారు. రాజకీయ నాయకులు, వ్యాపారులకు ఆయన లగ్జరీ కార్లు అమ్మినట్టు- ఈడీ గుర్తించింది. విదేశాల నుంచి తెచ్చిన కార్లకు పన్ను ఎగవేత ఆరోపణలతో ఈడీ సోదాలు చేపట్టింది. బసరత్ ఖాన్ ఎవరికి కార్లు విక్రయించారనే దానిపై కూడా ఈడీ అధికారులు ఆరా తీశారు. రూ.కోట్ల మేర కస్టమ్స్ మోసం కేసులో గతంలోనూ బసరత్ ఖాన్ అరెస్టయ్యారు. అక్రమ కార్ల దిగుమతులపై ఈడీ దర్యాప్తును స్వాగతిస్తున్నట్లు- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. దేశ ఖజానాకు నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విక్రేతలతోపాటు- కొనుగోలుదారుల పైనా విచారణ జరపాలన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

మొదటిపేజీ తరువాయి

మేరకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. దీంతో అభ్యర్థి పేరును పార్టీ వెల్లడించింది. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యమైంది. త్వరలో దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. జూబ్లీహిల్స్ అభ్యర్థిగా భారత రాష్ట్ర సమితి ప్రకటించిన అనంతరం మాగంటి సునీత మీడియాతో మాట్లాడారు. తనపై విశ్వాసంతో ఉపఎన్నికకు అభ్యర్థిగా పార్టీ అవకాశం కల్పించిందన్నారు. కేసీఆర్, కేటీఆర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. తనకు ప్రజల మద్దతు, ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నానని సునీత పేర్కొన్నారు.

## మహిళలతో పెట్టుకుంటే అంతే సంగతులు

మొదటిపేజీ తరువాయి

ప్రయాణమే కాదని... మహిళలను బస్సు ఓనర్లను చేశామని ఉద్ఘాటించారు. అభయహస్తం నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం కాజేసిందని మంత్రి సీతక్క ఆరోపించారు. మరోవైపు... రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం రవీంద్రభారతిలో పువ్వుల బతుకమ్మ పాటను ఆవిష్కరించారు. తెలంగాణ పర్యాటక సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పువ్వుల బతుకమ్మ పాటను ÷ం ÷ూషశస సంస్థ నిర్వాహకులు రూపొందించారు. సింగర్స్ గడ్డం సంతోష్, శ్రీనిధి పువ్వుల బతుకమ్మ పాటను ఆలపించగా.. నయని పావని నటించింది. ఈ సందర్భంగా సింగర్స్, నాయని పావనీని మంత్రి సీతక్క, కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరా శోభన్ సన్మానించారు.

## ఓజి సినిమా టిక్కెట్ ధరలపెంపు వీల్లేదు

మొదటిపేజీ తరువాయి

చాలని అనుకు న్నారో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 9వ తేదీకి వాయిదా వేసింది. ఓజీ సినిమా టికెట్ల ధరల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను ఇప్పటికే హైకోర్టు సింగిల్ బెంచ్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై ఇటీ-వల విచారణ జరిపిన సింగిల్ బెంచ్.. 'ఓజీ' బెనిఫిట్ షోల ద్వారా వచ్చే రాబడిని వీధి పిల్లలు, అనాథల సంక్షేమం కోసం ఖర్చు చేస్తారా? అని నిలదీసింది. 'ఓజీ' బెనిఫిట్ షోలను, ఆ సినిమా టికెట్ రేట్ల పెంపుదలను నిలిపివేస్తున్నట్టు- ప్రకటించింది. 'ఓజీ' సినిమా టికెట్లను 18 ఏండ్లలోపు వారికి విక్రయించ కుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శి, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌తోపాటు- 'ఓజీ' చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్‌కు నోటీ-సులు జారీచేస్తూ.. తదుపరి విచారణను అక్టోబర్ 9కి వాయిదా వేసింది. ఈ మేరకు జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్ కుమార్ బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. 'ఓజీ' బెనిఫిట్ షోలకు, ఆ సినిమా టికెట్ రేట్ల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడాన్ని సవాలు చేస్తూ హైదరాబాద్‌కు చెందిన బీ మల్లేశ్ యాదవ్ పిటిషన్ దాఖలు చేయడంతో హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. 'ఓజీ' యూనిట్ తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. రివ్యూ పిటిషన్‌పై ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు.. టికెట్ ధరలు పెంచడానికి వీల్లేదని స్పష్టం చేసింది.

## హైదరాబాద్ వర్షానికి మూసీకి వరద

మొదటిపేజీ తరువాయి

యాలు, హుస్సేన్ సాగర్ పూర్తిగా నిండిపోయాయి. దీంతో గేట్లు ఎత్తి నీటిని వదిలారు. ఈ క్రమంలో మరోమారు మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. రోడ్లపై భారీ వర్షం వల్ల మూసారాంబాగ్ బ్రిడ్జి పై నుంచి మూసీ వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో మూసారాంబాగ్ బ్రిడ్జిపైకి వాహనాలను.. పోలీసులు, రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. భారీ వర్షాలకు ఉస్మాన్ సాగర్ నిండిపోవడంతో పైనుంచి నీటిని దిగువ ప్రాంతాలకు వదలడంతో అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు బ్రిడ్జిపై బారికేడ్లు ఏర్పాటు- చేసి వాహనాలను పూర్తిగా నిలిపివేశారు. దిల్‌సుఖ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలను గోల్నాక కొత్త బ్రిడ్జి వైపు దారి మళ్లించారు.

ఎగువన కురుస్తున్న కుండపోత వర్షాలతో జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లోకి భారీగా వరద నీరు చేరుతోంది. ఈసా, మూసీ నదుల నుంచి పెద్ద ఎత్తున వరద ప్రవాహం జంట జలాశయాల్లోకి చేరడంతో అవి నిండుకుండలా మారాయి. గంటగంటకు వరద పెరుగుతుండటంతో జలమండలి అధికారులు రెండు జలాశయాల గేట్లను ఎత్తి మూసీలోకి వదులుతున్నారు. సాయంత్రం 4 గంటల వరకు ఉస్మాన్ సాగర్ 11 గేట్లు- 7 ఎడుగుల మేర ఎత్తి 7,986 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో మంచిరేవుల గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాకాలం వచ్చిందంటే గండిపేట జలాశయం గేట్లు- ఎత్తడం, తద్వారా మూసీలోకి భారీ వరద ప్రవాహం కారణంగా నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన రాకపోకలు నిలిచిపోవడం మంచిరేవుల గ్రామ ప్రజలకు శాపంగా మారింది. మూసీ నదిపై నాలుగు చోట్ల కల్వర్టులు ఉన్నా.. అన్నీ కూడా లో లెవెల్‌లో ఉండడంతో గండిపేట జలాశయం నాలుగు గేట్లు- ఎత్తి నీటిని విడుదల చేసిన వెంటనే ఈ కల్వర్టులపై నుంచి వరద ప్రవాహం ఉంటుంది. ఈ క్రమంలో.. ముందు జాగ్రత్త చర్యగా అధికారులు కల్వర్టులపై నుంచి రాకపోకలు నిలిపివేసారు. ఈ పరిణామం.. మంచిరేవుల గ్రామస్తులకు ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో పెద్ద తలనొప్పిగా మారింది. ఉద్యోగాలు, ఉపాధి కోసం బయటకు వెళ్లిన వారు తిరిగి ఇంటికి చేరుకోవడానికి 4, 5 కిలోమీటర్లు చుట్టూ తిరిగి ఇంటికి చేరుకోవాల్సి వస్తుంది. ఈ సమస్యను అధిగమించేందుకు నార్సింగి, మంచి రేవుల

గ్రామాల మధ్యన ప్రస్తుతం ఉన్న కల్వర్టు స్థానంలో పది అడుగుల ఎత్తులో బ్రిడ్జి నిర్మించేందుకు అధికారులు రూ. 40 కోట్లతో ప్రతిపాదనలు చేసి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా మంచి రేవుల గ్రామ ప్రజల సమస్యను గుర్తించి నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రేవంత్ వైఖరి వల్లనే ఎల్ అండ్ టి నిష్క్రమణ

మొదటిపేజీ తరువాయి

మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో వైఎస్ఆర్ ఓఆర్ఆర్ నిర్మించినప్పుడు ఒక మంచి పని చేశారని, రోడ్డు పక్కన కొంత భూమిని అదనంగా వదిలారని చెప్పారు. 400 కి.మీ మేర మెట్రో విస్తరణకు కేసీఆర్ ప్రణాళికలు రచించారు. దశలవారీగా మెట్రో విస్తరణకు గతంలో కేబినెట్ ఆమోదం తెలిపింది. అధికారంలోకి రాగానే రేవంత్‌రెడ్డి అనాలోచితంగా ఎయిర్‌పోర్టు మెట్రోను రద్దు చేశారు. ఆయన తలచుకుంటే ఇప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో పూర్తయ్యేది. భూసేకరణ ఇబ్బంది కూడా లేదు. ఎయిర్‌పోర్టు మెట్రో కొనసాగించాలని ఎల్ అండ్ టీ- కోరింది. అందుకు రేవంత్‌రెడ్డి ఒప్పుకోలేదు. అప్పటి నుంచే సీఎం, ఎల్ అండ్ టీ- మధ్య గొడవ మొదలైంది. రేవంత్‌రెడ్డి వల్ల ఆ సంస్థ చాలా ఇబ్బంది పడింది. ఆయన వైఖరి వల్లే ఆ సంస్థ వెళ్లిపోతోంది.

## రాష్ట్రానికి భారీ వర్షం హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గడిచిన 24 గంటల్లో భారీ వర్షాలు కురిసిన ప్రధానంగా రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో చేపట్టాల్సిన చర్యలు, వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఇరిగేషన్, రవాణా, విద్యుత్, హైడ్రా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ విభాగాలు సమన్వయంతో పనిచేసి జనజీవనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణలో అతిపెద్ద పండుగైన దసరాకు ముఖ్యంగా హైదరాబాద్ నగరం నుంచి ప్రజలు సొంత గ్రామాలకు వెళతారని, వారి రవాణాకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లాలో కురిసిన అతిభారీ వర్షాల వల్ల మూసీ నదిలోకి భారీ వరద వస్తోందని, దీనిని దృష్టిలో పెట్టు-కొని మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైనచోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే శివాజీ బ్రిడ్జి కింద భూలక్ష్మి ఆలయం సమీపంలోని లోతట్టు- ప్రాంతాల్లో నివసిస్తున్న 55 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు- వెల్లడించారు. మూసీ నదిలో నీటి ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు నిరంతరం పర్యవేక్షణలోనే ఉండాలని సూచించారు. ముఖ్యంగా హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాలకు భారీ వరద వస్తున్నందున ముందు జాగ్రత్త చర్యగా వస్తున్న వరదను అంచనా వేసి అంతే పరిమాణంలో ఈ రెండు జలాశయాల నుంచి దిగువకు నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. రెండు జలాశయాల నుంచి నీటిని విడుదల చేసే సమయంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైతే షెల్టర్ హోమ్‌లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నిండాయని, రాబోయే వర్షాల వల్ల చెరువులు, కుంటలకు గండ్లు పడకుండా నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే లో-లెవెల్ కాజ్‌వేలు వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జలాశయాలు, జల వనరుల వద్ద సెల్ఫీలు దిగకుండా యువతను నివారించాలని సూచించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెస్క్యూ ఆపరేషన్ టీ-మ్‌లను, అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించాలని ఆదేశించారు.

## భారీ వర్షాలపై సిఎం రేవంత్ సమీక్ష

మొదటిపేజీ తరువాయి

న్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ క్రమంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. అలాగే నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు- ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని.. ఆ దిశగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలంటూ సీఎస్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. అందులోభాగం ఉద్యోగులకు ఈ రోజు.. అంటే శుక్రవారం సాఫ్ట్ వేరు నిపుణులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలంటూ ఐటీ- కంపెనీలను ఇప్పటికే సూచించింది. అలాగే వివిధ ప్రాంతాల్లోని రహదారులపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ బృందాలు రంగలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

## బతుకమ్మకుంట ప్రారంభం వాయిదా

మొదటిపేజీ తరువాయి

వేసేవారు. హైడ్రా ఏర్పాటైన తర్వాత బతుకమ్మ కుంట ఆక్రమణలపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ దస్త్రాలను ఆధారాలుగా చూపారు. రంగంలోకి దిగిన హైడ్రా.. ఖాళీ స్థలాన్ని స్వాధీనం చేసుకుంది. న్యాయపరమైన అడ్డంకులను ఎదుర్కొంది. అక్కడ ఎక్స్‌కవేటర్లతో తవ్వగా మీటరు లోతులోనే నీరు ఉబికివచ్చింది. దాదాపు రూ. 7.15 కోట్లు- వెచ్చించి ఆధునికీకరణ పనులు చేపట్టింది. పిక్నిక్ స్పాట్‌గా తీర్చిదిద్దింది. చిన్న పిల్లలు ఆడేందుకు ఆటస్థలం, వృద్ధులు సేద తీరేందుకు బెంచీలు తదితరాలు ఏర్పాటు- చేసింది. చుట్టూ మెట్లతో కాంక్రీట్ గోడ కట్టింది. ప్రస్తుత వర్షాలకు కుంటలో నిండుగా నీరు చేరి జలకళ సంతరించుకుంది.

# ప్రతి రైతు పంట సాగు వివరాలను నమోదు చేసుకోవాలి

### - జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్

పెద్దపల్లి, సెప్టెంబర్ -26(ఆకాంక్ష) : జిల్లాలోని ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్ర విస్తీర్ణంలో సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలోని ప్రతి రైతు వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి ప్రస్తుత వానాకాలం సీజన్ లో సాగు చేస్తున్న పంటల వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా తప్పక నమోదు చేసుకోవాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ పంటల సాగు వివరాలు క్లబ్ బుకింగ్ చేసుకుంటున్నారని, ప్రతి ఒక్క రైతు వ్యవసాయ విస్తరణ అధికారులకు సహకరిస్తూ వారిని కలిసి సాగు చేస్తున్న పంట వివరాలు చెక్ చేసుకోవాలని లేకపోతే పంట అమ్మే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఈ అంశాన్ని రైతులు గమనించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# బతుకమ్మ, దసరా పండుగలపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, సెప్టెంబర్ 26(ఆకాంక్ష) : తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పండుగలైన సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని పలు మండలాల ఎంపీడీఓలు, ఎంపీవోలు హాజరయ్యారు. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సోమవారం జరగనున్న సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించడానికి అధికారులు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని ఆదేశించారు. పండుగ సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక వసతులను సమన్వయంతో కల్పించాలన్నారు. అదేవిధంగా దసరా పండుగ సందర్భంగా కూడా ప్రజలు ఆనందంగా, ఉత్సాహంగా పాల్గొనేలా పండుగ వాతావరణాన్ని సృష్టించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎక్కడా ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు ఏర్పాట్లు ఖచ్చితంగా చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో నియోజకవర్గ ఎంపీడీఓలు, ఎంపీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.




# బీర్ల ఐలయ్య లఫంగి రాజకీయాలు మానుకో

### - తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సంచలన వ్యాఖ్యలు

యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 26(ఆకాంక్ష) : ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీర్ల ఐలయ్య లఫంగి రాజకీయాలు మానుకుని, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రాజకీయ వ్యభిచారం చేసుకోవాలన్నారు. గురువారం భువనగిరిలో మీడియాతో మందుల సామేల్ మాట్లాడారు. మదర్ డైరీ ఎన్నికల్లో తమ జిల్లా నాయకులు కొంతమంది బీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకుంటున్నట్లు ఆరోపించారు. డీసీసీ అధ్యక్షుడు, మదర్ డైరీ చైర్మన్ మీకు బంధుత్వం కోసం కాంగ్రెస్ పార్టీని బొందపెట్టవద్దన్నారు. మదర్ డైరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే నైతికంగా బాధ్యత వహిస్తూ బీర్ల ఐలయ్య తన పదవులకు రాజీనామా చేయాలన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవు తేదీ మార్చాలి

### టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి



గోదావరిఖని, సెప్టెంబర్ 26(ఆకాంక్ష) : దసరా పండుగను అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున జరుపుకోవడం అనుచితమని, ప్రజల సమైక్యత, సమగ్రత కోసం దసరా సెలవు తేదీని మారుస్తూ కొత్త నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపించిన మహాత్ముడి జయంతి రోజున జీవహింస, మద్యం సేవించడం వంటి కార్యక్రమాలు జరగడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. గని కార్మికులు తమ కుటుంబాలతో కలిసి దసరా పండుగను ఆనందంగా జరుపుకోవడం అంటే మద్యం సేవించడం, మాంసాహార విందు చేసుకోవడమేనని, అలాంటి వేడుకలు అక్టోబర్ 2న జరగడం వలన కార్మికులు చట్టపరమైన ఇబ్బందుల్లో చిక్కుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. దసరా రోజున మేకలు, గొర్రెలను కోసి తినే కార్మికులపై కేసులు నమోదు అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, మద్యం అమ్మకం నిషేధం వలన గుప్తంగా కొనుగోలు చేసినా కూడా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన వివరించారు. ఇది కార్మిక కుటుంబాలకు తీవ్ర నష్టం కలిగించే అవకాశం ఉందని రాజిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కోల్ ఇండియా పరిధిలోని పలు బొగ్గు కంపెనీలలో ఇప్పటికే దసరా సెలవు తేదీలను మార్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, సింగరేణి కార్మికులకు కూడా అనుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒకే రోజున రెండు పబ్లిక్ హాలిడేలు రావడం వలన కార్మికులు ఆర్థికంగా కూడా నష్టపోతారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో దసరా సెలవును అక్టోబర్ 2 నుంచి అక్టోబర్ 1 లేదా అక్టోబర్ 3కు మార్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సింగరేణి చైర్మన్, రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్మిక కుటుంబాల సంక్షేమం దృష్ట్యా తక్షణమే తగిన నిర్ణయం తీసుకోవాలని టీబీజీకేఎస్ డిమాండ్ చేసింది.

# ఎన్టీపీసీ ఎన్నికల్లో బీఎంఎస్ గెలుపు కేవలం ప్రథమ స్థానం మాత్రమే: మజ్దూర్ యూనియన్



గోదావరిఖని, సెప్టెంబర్ 26 (ఆకాంక్ష) : రామగుండం ఎన్టీపీసీలో జరిగిన పర్మినెంట్ ఉద్యోగుల గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో బీఎంఎస్ యూనియన్ సాధించిన విజయాన్ని ఘన విజయం కాదని, కేవలం ప్రథమ స్థానంగా మాత్రమే పరిగణించాల్సినదని ఎన్టీపీసీ ఎన్సీసీ మెంబర్, ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) సెక్రటరీ జనరల్ బాబర్ సలీంపాష పేర్కొన్నారు. శుక్రవారం ఎన్టీపీసీ టౌన్షిప్‌లోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో బీఎంఎస్ యూనియన్ కార్మికులను దూర ప్రాంతాల నుంచి రప్పించి, స్వేచ్ఛ లేకుండా మభ్యపెట్టి కేవలం ప్రథమ స్థానాన్ని పొందగలిగిందని విమర్శించారు. ఇది నిజమైన ప్రజాభిమాన గెలుపు కాదని, రెండో స్థానంలో నిలిచిన మజ్దూర్ యూనియన్‌కు కూడా కార్మికులు విశ్వాసం చూపించి ఆదరించారని తెలిపారు. బీఎంఎస్ గెలుపును సమర్థించే వారు ఆత్మపరిశీలన చేసుకోవాలని సలహా ఇస్తూ, మజ్దూర్ యూనియన్‌కు రెండో ప్రాధాన్యత గుర్తింపుగా కార్మికులు ఓటు వేసి అవకాశం కల్పించారని చెప్పారు. ఈ గుర్తింపు ఆధారంగా అన్ని సమావేశాల్లో మజ్దూర్ యూనియన్ భాగస్వామ్యం ఉంటుందని హామీ ఇచ్చారు. గత దశాబ్దాలుగా ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ కార్మికుల సంక్షేమం, హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు చేపట్టిందని సలీంపాష గుర్తు చేశారు. ఈ క్రమంలో కార్మికులు మరోసారి తమ విశ్వాసాన్ని మజ్దూర్ యూనియన్‌పై ఉంచారని పేర్కొన్నారు. ఇకపై కూడా కార్మిక సమస్యల పరిష్కారంలో మజ్దూర్ యూనియన్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మజ్దూర్ యూనియన్ నాయకులు వేముల కృష్ణయ్య, ఆరెపల్లి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# న్యూఢిల్లీ జంట హత్య కేసు నిందితుడే మరో హత్య

### - సీలంపూర్‌లో 15 ఏళ్ల బాలుడు దారుణ హత్య

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26(ఆకాంక్ష) : దేశ రాజధాని ఢిల్లీలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. గతేడాది నరేలా ఇండస్ట్రియల్ ఏరియాలో జంట హత్యల కేసులో అరెస్టయి, నాలుగు నెలల క్రితం బెయిల్‌పై విడుదలైన ఓ బాల నేరస్తుడు మరోసారి రక్తపాతం సృష్టించాడు. గురువారం రాత్రి సీలంపూర్ ప్రాంతంలో కత్తితో దాడి చేసి 15 ఏళ్ల బాలుడిని దారుణంగా హత్య చేశాడు. పోలీసుల కథనం ప్రకారం సీలంపూర్ క్రాసింగ్ వద్ద నిందితుడైన బాల నేరస్తుడు, మరొక బాలుడి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఆ వాగ్వాదం కొద్ది సేపటికే ఘర్షణగా మారింది. ఈ క్రమంలో వెంట తీసుకెళ్లిన కత్తితో నిందితుడు ప్రత్యర్థి బాలుడిపై దాడి చేశాడు. తీవ్రమైన గాయాలతో కుప్పకూలిన బాధితుడిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే అతడు మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. హత్యకు వినియోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై హత్య కేసు నమోదు చేసినట్లు డీసీపీ తెలిపారు. సంఘటనకు గల కారణాలను ఖరారు చేసేందుకు ప్రత్యక్ష సాక్షులను విచారిస్తున్నామని వెల్లడించారు. ఇక మృతుడైన బాలుడి కుటుంబ సభ్యులు, బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ కుమారుడు మెకానిక్‌గా పనిచేస్తూ కుటుంబానికి అండగా నిలుస్తున్నాడని తండ్రి విలపించారు. పోలీస్ చెక్‌పోస్ట్ దగ్గర్లోనే ఈ హత్య జరగడాన్ని తీవ్రంగా ఖండించారు. సీలంపూర్‌లో గత రెండు సంవత్సరాలుగా వరుస హత్యలు జరుగుతున్నాయని, ఇది 11వ హత్య అని ఆయన ఆరోపించారు. అయితే పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు భారీగా మోహరించి నిరసన చేస్తున్న వారిని సముదాయించారు. "ఈ ప్రాంతంలో వరుస హత్యలు ప్రజలలో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. దర్యాప్తు పూర్తి స్థాయిలో కొనసాగుతుంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని పోలీసులు హామీ ఇచ్చారు. సీలంపూర్ బాలుడి హత్యతో ఆ ప్రాంతంలో ఆందోళన వాతావరణం నెలకొంది. వరుస హత్యలపై పోలీసులు మరింత అప్రమత్తంగా ఉన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



గోదావరిఖని (ఆకాంక్ష) : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, మహిళా చైతన్యానికి ప్రతీక అయిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని అధికారులు, సిబ్బంది పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ మాట్లాడుతూ... "పెత్తందార్ల దురాగతాలకు, ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా మొక్కవోని ధైర్యంతో పోరాడిన ఐలమ్మ అందరికీ ఆదర్శప్రాయమైన వ్యక్తిత్వం. ఆమె స్ఫూర్తితోనే తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమం మరింత బలంగా ముందుకు సాగింది. మహిళా చైతన్యం, ఆత్మగౌరవానికి ఐలమ్మ ఒక ప్రతీక. తెలంగాణ మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని" అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ భీమేష్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతి ప్రతీక బతుకమ్మ వేడుక

గోదావరిఖని సెప్టెంబర్ 26(ఆకాంక్ష) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి అదనపు జిల్లా న్యాయస్థానం ఆవరణలో బతుకమ్మ వేడుకలు నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఖని మున్సిఫ్ మేజిస్ట్రేట్ నల్లాల వెంకట సచిన్ రెడ్డి, రామగిరి మున్సిఫ్ మేజిస్ట్రేట్ స్వారీక ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మున్సిఫ్ మేజిస్ట్రేట్ సచిన్ రెడ్డి మాట్లాడుతూ... "ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పువ్వులనే దేవతలుగా భావించి పూజించే మహత్తర వేడుక బతుకమ్మ. ఇది తెలంగాణ సాంస్కృతిక గొప్పతనానికి ప్రతీక" అని పేర్కొన్నారు. అనంతరం న్యాయమూర్తులు మహిళా న్యాయవాదులు, సిబ్బందితో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, నాయకులు భారతి చౌహాన్, శోభ, సబా తబస్సుమ్, గోపాల్ రెడ్డి, ముచ్చకుర్తి కుమార్, పంగ శంకర్, రాగం శ్రీధర్, పులిపాక రాజ్ కుమార్, ఉమర్‌తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. బతుకమ్మ చుట్టూ న్యాయమూర్తులు, న్యాయవాదులు కలిసి పాటలు పాడుతూ నృత్యం చేయడంతో ఆవరణ సాంప్రదాయ వాతావరణంతో కిక్కిరిసిపోయింది.

# సింహ వాహనంపై మలయప్పస్వామి దర్శనం



తిరుమల సెప్టెంబర్26(ఆకాంక్ష) :శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల మూడో రోజు శుక్రవారం ఉదయం మలయప్పస్వామి సింహ వాహనం పై యోగనరసింహుడి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవకోలాహలంగా జరిగింది. శ్రీవారు మూడో రోజు ఉదయం దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహ వాహనాన్ని అధిరోహించారని , సింహం పరాక్రమానికి, ధైర్యానికి, తేజస్సుకు, ఆధిపత్యానికి, మహాధ్వనికి సంకేతమని అర్చకులు పేర్కొన్నారు. వాహన సేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, సీవీ ఎస్వో మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్-టీచర్స్ సమావేశం






మంథని, సెప్టెంబర్ 26(ఆకాంక్ష) : తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో శుక్రవారం పేరెంట్స్-టీచర్స్ సమావేశం ఘనంగా జరిగింది. ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు అధ్యాపకులు వివరించారు. ప్రభుత్వ కళాశాలలో హాజరును ఆధునిక విధానంలో నమోదు చేస్తూ ముఖ గుర్తింపు ఆధారంగా రిజిస్ట్రేషన్ నిర్వహిస్తామని అధికారులు తెలియజేశారు. విద్యార్థి కళాశాలకు హాజరైతే సంబంధిత సమాచారాన్ని తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లకు మెసేజ్ రూపంలో పంపిస్తామన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలను రెగ్యులర్‌గా కళాశాలకు పంపితేనే అత్యుత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని కమిషనర్ కృష్ణ ఆదిత్య సూచించారు. టీనేజ్ వయసులో పిల్లలు సెల్‌ఫోన్ల వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తల్లిదండ్రులను కోరారు. విద్యార్థుల చదువు విషయమై తల్లిదండ్రులు తరచూ అధ్యాపకులతో చర్చిస్తూ ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్వహించబడిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు సయ్యద్ సలీం, ఉషా, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లను సందర్శించిన కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్(ఆకాంక్ష) : మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగసాన్పల్లి గ్రామంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు. గ్రామంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రతి ఇంటిని ఒకదానికొకటి జాగ్రత్తగా పరిశీలించి పనుల నాణ్యతపై అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన నిధులు లబ్ధిదారులకు విడతల వారీగా బిల్లుల రూపంలో అందుతాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సమయానికి నిధులు మంజూరు చేసి ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా చూడాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ పర్యటనలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, మండల ఎంపీడీవో, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు భరత్ గౌడ్‌తో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కలెక్టర్‌ను కలసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. గ్రామంలో కలెక్టర్ పర్యటనను చూసేందుకు పెద్ద సంఖ్యలో స్థానికులు తరలివచ్చి ఆసక్తిగా గమనించారు.

# రామగుండం పట్టణంలో ప్రభుత్వ పథకాల అవగాహన

## - స్వచ్ఛతా కార్యక్రమాలు





గోదావరిఖని (ఆకాంక్ష) :ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందడంలో పోస్ట్ ఆఫీస్ సేవలను ఉపయోగించుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఎ.సి) జె. అరుణశ్రీ సూచించారు. శుక్రవారం నగరంలో లోక్‌కళ్యాణ్ మేళా లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వీధి వ్యాపారులకు డిజిటల్ లావాదేవీల కోసం పోస్ట్ ఆఫీస్ క్యూ ఆర్ కోడ్ స్కానర్లు అందజేశారు. ఈ సందర్భంగా అరుణశ్రీ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ ఖాతాల ద్వారా నగదు లావాదేవీలు జరిపిన పక్షంలో క్యాష్‌బ్యాక్ వంటి సదుపాయాలు కూడా లభిస్తాయని వివరించారు. పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, పీఎం జేబీవై తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందడంలో పోస్టల్ ఖాతాలు ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. పోస్టల్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఏ పోస్ట్ ఆఫీస్‌కి వెళ్లినా వేలిముద్ర ఆధారంగా డబ్బులు డ్రా చేసుకోవచ్చని తెలిపారు. అదే సమయంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీలు ఇతరులతో పంచుకోవద్దని, అనుమానాస్పద ఎపీకే లింకులు తెరవరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, మెప్మా టౌన్ మిషన్ కోఆర్డినేటర్ మౌనిక, సీఓలు శ్వేత, ఊర్మిళ, శమంత, ప్రియదర్శిని, పోస్టల్ అధికారి భావనతో పాటు పలువురు వీధి వ్యాపారులు పాల్గొన్నారు. అదేవిధంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సంజయ్‌గాంధీ నగర్ వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి మాట్లాడుతూ "స్వచ్ఛ భారత్ విజన్‌తో ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అలవాటు చేసుకోవాలి. పరిశుభ్రత క్రమశిక్షణతో ముడిపడి ఉండాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్, వార్డు అధికారి సాయి, ఎకో వారియర్స్ ప్రతినిధులు శివకృష్ణ, కరుణాకర్, మహేందర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆవులను రైతులు పెంచుకునేలా

# ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

- ఆవులను ఘోశాలలో ఉంచండం అంటే.. కన్నా తల్లిని బందించడం తో సమానం
- రైతు దగ్గర ఉంటేనే ఆవు కు సుఖ ..తద్వారా ఆవు నుండి వచ్చే ఫలితాలు ప్రజలకు అందుతాయి
- రైతును ఎప్పుడైతే ప్రోత్సహిస్తామో అప్పుడే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణానికి నాంది
- రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్







హైదరాబాద్ సెప్టెంబర్ 26 (ఆకాంక్ష) : గోశాలలో ఉన్న ఆవులు గోస పడుతున్నాయని ఇటీవల ప్రభుత్వాలు విశాలమైన ప్రదేశాలలో గోశాలలను నిర్మాణం చేసి ఆవులను ఉంచాలని ప్రభుత్వాలు ప్రయత్నించడం హర్షనీయమే.. కానీ అంతకన్నా ముఖ్యమైన విషయం ఆవు రైతు దగ్గర ఉంటేనే సుఖ పడుతుందని తద్వారా వాటి నుండి వచ్చే ఫలితాలు ప్రజలకు అందుతాయని రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ అన్నారు. ఆవులను రైతులు పెంచుకునేలా ప్రభుత్వాలు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆవులను ఘోశాలలో ఉంచండం అంటే కన్నా తల్లిని బందించడం తో సమానమన్నారు. ప్రతి ఒక్క రైతు ఆవులను పోషిస్తూ సంరక్షిస్తే సమాజము ఎంతో బాగుపడుతుందని, రైతు దగ్గర ఆవు ఉంటే రైతు బాగుపడతాడు ఆవు సుఖపడుతుంది ఆవు మలమూత్రాల ద్వారా భూమి సారవంతం అవుతుంది ఆ భూముల పండిన పంటలు తిన్న ప్రతివారు ఆరోగ్యవంతులవుతారని ప్రేమ్ సాగర్ యాదవ్ తెలిపారు మన పూర్వీకులంతా సేంద్రియ వ్యవసాయము పాడిపంటలు పండించుకొని తిని ఎంతో ఆరోగ్యంగా జీవించారు వారి జీవన విధానాన్ని ప్రతి ఒక్కరు గ్రహించి మళ్ళీ పూర్వ వైభవాన్ని తీసుకొస్తే ఇటు పకృతి ప్రజలు బాగుంటారన్నారు. ఈ ప్రపంచంలో ఆవును మించిన రాణి జీవి లేదు అలాంటి పవిత్రమైన ఆవులు ప్రజల మధ్యలో లేకపోవడం ఎంతో బాధాకరం ఇప్పటికైనా ప్రతి ఒక్కరు కనువిప్పు చేసుకొని మళ్ళీ పల్లెల్లో పశుసంపద పెంచాలి ప్రభుత్వం కూడా పశువుల పెంపకానిపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని కోరారు. పశువులను పెంచుకునే రైతులకు ప్రోత్సహిస్తూ సేంద్రియ వ్యవసాయానికి పెద్దపీట వేయాలి రైతులకు కూడా మౌలిక సదుపాయాలు కల్పించాలి ఈ మధ్యకాలంలో రైతులు ఒక ఆవుతో 30 ఎకరాలు పండించే సదుపాయం అనగా ఆవు మలమూత్రాలతో జీవామృతం తయారుచేసి పంటలకు వేయడంతో మంచి ఆరోగ్యకరమైన పంటలు పండిస్తున్నారు ఇది ఎంతో సంతోష పడవలసిన విషయం కావున ఆహారముతోనే ఆరోగ్యమని అందరూ గ్రహించి ప్రభుత్వాలు పాలకులు ఎప్పుడైతే రైతును ప్రోత్సహిస్తారు అప్పుడే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణానికి నాంది పలుకుతుందని కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ అన్నారు. పల్లెలలో మళ్ళీ పశు సంపద ద్వారా పూర్వవైభవ తీసుకురావాలని, పల్లెలు పచ్చగుంటేనే పకృతి బాగుంటది పల్లెల ఉన్న యువత పట్టణాల వైపు వస్తున్న వాళ్లు తిరిగి మళ్ళీ పల్లె నాకు తిరిగి వెళ్లి వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేసి లాభాల వైపు తీసుకొస్తూ అన్నిటిని తీసుకు వచ్చేలా ప్రభుత్వము కూడా యువతను ప్రోత్సహించాలన్నారు. పల్లె బాగుంటది ప్రజలు బాగుంటారు ముఖ్యంగా పశు సంపదను అభివృద్ధి చేయడం మన ముందు ఉన్న తక్షణ కర్తవ్యం అని రైతు సంక్షేమ సేవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ తెలిపారు

# మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు



మంథని (ఆకాంక్ష) : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం మంథని పట్టణంలో దైవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో పలు దేవాలయాలను సందర్శించారు. మొదటగా మహాలక్ష్మి దేవాలయంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని తొమ్మిది రోజులపాటు నిరోధికంగా జరుగుతున్న భజన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మారుపాక ప్రశాంత్, ఆలయ సేవకులు అవధానుల శ్రీనివాస్, మారుపాక నటరాజ్ లు మంత్రిని శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ లలితా దేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయంలో నిర్వహించిన హెూమగుండం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం శ్రీ సీతారామ సేవాసదన్ అధ్యక్షులు కర్నే హరిబాబు, నిర్వాహకులు నల్లగొండ హరి, దుద్దిళ్ల గణపతి, కొల్లారపు శ్రీనివాస్, ఆలయ అర్చకులు పల్లి మురళీధర్ మంత్రిని సన్మానించారు. అనంతరం శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో సాయిబాబా దర్శించుకొన్న అనంతరం ఆలయ అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షురాలు మహావాది జలజ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మనకంటి మురళీధర్ మంత్రిని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ మంథనిలో దైవ కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనందం కలిగిస్తుందని ఈ కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో తృప్తినిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం తన ధర్మం అన్నారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, రెడ్డి సంఘం అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ పెంద్రి రమాదేవి సురేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మూల సరోజన పురుషోత్తం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శశి భూషణ్ కాచే, బండ కిషోర్ రెడ్డి, పెంటరి రాజు, చొప్పకట్ల హనుమంతరావు, ఎక్కేటి అనంతరెడ్డి, ఆకుల కిరణ్, ఆరేల్లి కిరణ్, రావికంటి సతీష్ కుమార్, ఎల్లంకి సదానందం తదితరులు ఉన్నారు.

# సోమేశ్వరునికి వరుణ దేవుని అభిషేకం...

జనగామ జిల్లా /పాలకుర్తి సెప్టెంబర్, 26 (ఆకాంక్ష న్యూస్): పాలకుర్తి మండల కేంద్రంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం, క్షీరగిరి అయినటువంటి స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈరోజు తెల్లవారుజామున కురిసిన వర్షపు నీటితో స్వామి వారికి వరుణ దేవుడు అభిషేకం చేశాడు. ఈ అద్భుతాన్ని చూసినా భక్తులు ఓం నమః శివాయ అని తలుచుకుంటూ స్వామివారిని దర్శించుకున్నారు.

# కనీస మద్దతు ధరపై పత్తి కొనుగోలు సిద్దంగా ఉండాలి

**- రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ జిన్నింగ్ మిల్లులకు పత్తి తీసుకుని రావాలి**

**- పత్తి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన**

**- పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్**





పెద్దపల్లి,సెప్టెంబర్26(ఆకాంక్ష) :ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో వచ్చే పత్తి పంటను కనీసం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో పత్తి కొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... 2025-26 ఖరీఫ్ సీజన్లో పెద్దపల్లి జిల్లాలో 48 వేల 215 ఎకరాలలో పత్తి పంట సాగు జరిగిందని, 5 లక్షల 78 వేల 580 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అంచనా ఉందని, అక్టోబర్ 15 తర్వాత పత్తి దిగుబడి ప్రారంభమవుతుందని, నవంబర్ డిసెంబర్ నెలలో అధికంగా పంట వస్తుందని అన్నారు. మార్కెట్ లో నాణ్యమైన పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువగా రేట్ పలికితే వెంటనే సిసిఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి పంట కొనుగోలు చేసేందుకు 5 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.పత్తి 8 శాతం తేమ ఉన్నట్టయితే కనీస మద్దతు ధర రూ.8110/- ఉన్నదని. పత్తి రైతులు తమ పత్తిని తక్కువ ధరకు దళారులకు కానీ, మధ్యవర్తులకు కానీ, ఇతరులకు కానీ అమ్ముకోకుండా పత్తి ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు సీసీఐ వారిచే పెద్దపెల్లి మార్కెట్ యార్డ్ , రెండు జిన్నింగ్ మిల్లులు, సుల్తానాబాద్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు, కమాన్ పూర్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు మొత్తం 5 పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పత్తి రైతులు తమ పత్తిని తీసుకొని వచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకొవాలని , నాణ్యమైన పత్తి పంటను వెంటనే కనీస మద్దతు ధర పై కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పత్తి పంట కొనుగోలు నిమిత్తం జిన్నింగ్ మిల్లులో నీరు , టాయిలెట్హా అవసరమైన పరికరాలు మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు పత్తి పంట తీసుకొని వచ్చే రైతులు తమ బ్యాంకు ఖాతాలు ఆధార్ కార్డుతో లీంక్ చేయాలని, దీనిపై రైతులలో అవసరమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువకు పత్తి పంట అమ్మవద్దని, మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దని, ప్రైవేట్ వ్యాపారుల వద్ద మద్దతు ధర లభించని పక్షంలో నేరుగా జన్మింగ్ మిల్లులకు వచ్చి పత్తి పంట అమ్ముకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పత్తి పంటను క్రాప్ బుకింగ్ ప్రకారం సమీపంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు మ్యాప్ చేయాలని అన్నారు. ఒకే రోజు అధిక సంఖ్యలో రైతులు పత్తి తీసుకుని రాకుండా జాగ్రత్త వహించాలని రైతులకు జిన్నింగ్ మిల్లుల సామర్థ్యం ప్రకారం టోకెన్లు జారీ చేయాలని అన్నారు. పత్తి తరలింపు కోసం అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారుపత్తి పంట తేమ శాతం పై కర పత్రాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ అన్నారు.హా పత్తి కొనుగోలు కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అగ్ని ప్రమాద నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే

కప్పాస్ కిసాన్ %ఃఖుఃజూ% ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని, అలాగే పత్తి అమ్ముకొని కి %ంశ్రీశ్రీ ఎశీశీనిఱఅస్త్ర% చేసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ , జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు, జిల్లా తూనికల కొలతల అధికారి , మార్కెట్ కార్యదర్శులు, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు ఓనర్లు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డిహెచ్ డైరెక్టర్ డా. రవీంద్ర నాయక్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

**- తెలంగాణ ఎస్సి,ఎస్టి ప్రభుత్వ వైద్యుల సంఘం డిమాండ్**



హైదరాబాద్ సెప్టెంబర్ 26(ఆకాంక్ష) : ఉదయ్ కాంత్ అనే లాయర్ గత 4 రోజుల క్రితం ఒక ఛానెల్ లో డిహెచ్ డైరెక్టర్ డా. రవీంద్ర నాయక్ గారిని దుర్భశలాడుతూ అవమాన పరుస్తూ మాట్లాడడాన్ని తెలంగాణ ఎస్సి,ఎస్టి ప్రభుత్వ వైద్యుల సంఘం తీవ్రంగా ఖండించింది. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించటం మీడియా సమావేశం లో అధ్యక్షులు ప్రొఫెసర్ బాబురావు లైసెనింగ్ ఆఫీసర్ డా. అన్న ప్రసన్న ఉపాధ్యక్షులు డా. వెంకటేశ్వర్లు కోశాధికారి డా చీమ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా డా. బాబురావు మాట్లాడుతూ దళిత డాక్టర్ అనే చులకన భావనతో అతను మాట్లాడటం ఎస్సి,ఎస్టి ల ఆత్మగౌరవం దెబ్బ తీసే విధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందిన్ఛి అతనిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. డిహెచ్ డైరెక్టర్ తప్పిదం లేకున్నా ఆ విధంగా దూషించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.డా. అన్న ప్రసన్న మాట్లాడుతూ ఉదయ్ కాంత్ మహిళలను అవమాన పరిచే విధంగా మాట్లాడాడని వెంటనే మహిళ లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.డా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అతని పై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు.డా చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంకొక సారి ఈ విధంగా ఎవరు మాట్లాడినా తగిన బుద్ధి చెప్పుతామని హెచ్చరించారు.

# దేశం గర్వించదగ్గ నేత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

జనగామ జిల్లా/ పాలకుర్తి సెప్టెంబర్ 26 : బహుముఖ ప్రజ్ఞశాలి,ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అన్ని రంగాల్లో ముందు నడిపించిన గొప్ప నాయకుడు,దేశం గర్వించదగ్గ నేత,మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యం అన్నారు. మన్మోహన్ సింగ్ జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానమంత్రిగా ఈ దేశానికి తాను చేసిన సేవలు ఎంతో గొప్పయని,అతని అపారమేదస్సు, తెలివితేటల వల్ల దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని,పేదలకు ఉపాధి హామీ పథకాన్ని,సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చి ఎంతో మంది జీవితాల్లో మార్పు తీసుకొచ్చారని,దేశానికి దీర్ఘకాలం ప్రధానమంత్రిగా చేసిన ఏనాడు తాను ప్రధానమంత్రిని అని గర్వం లేకుండా ఉన్నాడని,సామాన్య జీవితం గడిపిన గొప్ప వ్యక్తి అని




తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడియా మంజుల భాస్కర్, మాజీ ఎంపీపీ కారు పోతుల శ్రీనివాస్ గౌడ్, విఆర్ ఫౌండేషన్ అధినేత మెలుగూరి యాకన్న గౌడ్, జలగం కుమార్,మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, పాల్గొన్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..**



పెద్దపల్లి, సెప్టెంబర్ 26 (ఆకాంక్ష) : వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సమాజ హితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి ఆలయ కమిటీలో విభేదాలు

**- ఇతర కులస్తులను సభ్యులుగా ప్రకటించడాన్ని ఖండించిన ముదిరాజ్ కులస్తులు**



గోదావరిఖని,సెప్టెంబర్ 26(ఆకాంక్ష) : గోదావరిఖని ముదిరాజ్ కులస్తుల ఇలవేల్పు శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీలో విభేదాలు మళ్లీ ప్రబలాయి. ఆలయ కమిటీ చైర్మన్గా చెప్పుకుంటున్న సబ్బు మల్లయ్య, కమిటీకి సంబంధం లేని ఇతర కులస్తులను సలహాదారులుగా ప్రకటించడాన్ని ఆలయ కమిటీ సభ్యులు గట్టిగా ఖండించారు. కమిటీ గౌరవాధ్యక్షురాలిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ గని నియమించడం పట్ల కమిటీ హర్షం వ్యక్తం చేసింది. అయితే, తన విధులు చైర్మన్గా కొనసాగనీయడంలేదని బెదిరింపులు చేస్తూ సమావేశాలకు హాజరు కాకుండా వ్యవహరిస్తున్న సబ్బు మల్లయ్య వైఖరిని ముదిరాజ్ కులస్తులు ఖండించాలని ఉపాధ్యక్షులు అప్పరాజు ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆలయ అభివృద్ధి దిశగా అక్టోబర్ 8న ఆలయంలో నిర్వహించనున్న సర్వసభ్య సమావేశానికి స్థానిక ముదిరాజ్ కులస్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు బర్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఈర్ల రాజయ్య, సహాయ కార్యదర్శి పిట్టల ఇస్తారి, తౌడవేన రాజయ్య, ఓదెల రామస్వామి, బోలవేన సాంబయ్య, బొజ్జ ఉప్పలయ్య, రావుల స్వరాజ్ తదితరులు పాల్గొని కమిటీ నిర్ణయాలను సమర్థించారు.

# యువకుడి కస్టడీ మరణంపై కోర్టు సంచలన తీర్పు...

**- నలుగురు పోలీసులకు 11 ఏళ్లు జైలు శిక్ష**



చెన్నై, సెప్టెంబర్ 26(ఆకాంక్ష) : మదురైలోని ఎస్ఎస్ కాలనీ పోలీస్ స్టేషన్లో 2019లో ఒక 17 ఏళ్ల యువకుడు ముత్తు కార్తీక్ కస్టడీలో దారుణంగా కొట్టబడి మరణించడంపై మదురై జిల్లా, సెషన్స్ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది.కోర్టు న్యాయమూర్తి జోసెఫ్ జాయ్ నలుగురు పోలీసులను దోషిగా నిర్ధారించి, వారికి 11 ఏళు కఠిన జైలు శిక్ష విధించారు. కేసును తప్పుదోవ పట్టించి, సాక్ష్యాలను తారుమారు చేసిన ఇతర పోలీస్ అధికారులు, ప్రభుత్వ డాక్టర్లు పై చర్యలు చేపట్టాలని కూడా కోర్టు ఆదేశించింది.వివరాల ప్రకారం, 2019లో మదురైకు చెందిన ముత్తు కార్తీక్ను ఒక క్రిమినల్ కేసులో విచారణ కోసం ఎస్ఎస్ కాలనీ పోలీస్ స్టేషన్కు తరలించారు. విచారణలో కార్తీక్ కస్టడీలో పోలీసుల చేత దారుణంగా కొట్టబడ్డాడు. తీవ్ర గాయాల కారణంగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరణించాడు.కార్తీక్ తల్లి మద్రాస్ హైకోర్టుకు చెందిన మదురై బెంచ్ను ఆశ్రయించి, కేసును సీబీ-సీఐడీకి బదిలీ చేయించగా, దర్యాప్తు తరువాత పోలీస్ ఇన్స్పెక్టర్ అలెక్స్ రాజ్, కానిస్టేబుల్స్ సతీష్, రవి, రవిచంద్రన్పై అభియోగాలు నమోదు చేశారు. ఆరేళ్ల విచారణ అనంతరం సెషన్స్ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. అలాగే, ఆధారాలు నాశనం చేయడానికి ప్రయత్నించిన ఇన్స్పెక్టర్ ప్రేమచంద్రన్, సబ్ ఇన్స్పెక్టర్ కన్నన్, ఇన్స్పెక్టర్ అరుణాచలపై కొత్త చార్జిషీట్ దాఖలు చేయాలని కోర్టు సీబీ-సీఐడీని ఆదేశించింది. ప్రేమచంద్రన్, కన్నన్ పదవీ విరమణ చేసారు, ఇప్పటికీ సర్వీసులో ఉన్న ఇన్స్పెక్టర్ అరుణాచల్ని వెంటనే సస్పెండ్ చేయాలని పేర్కొన్నారు.ఇక, కస్టోడియల్ హింసను కప్పిపుచ్చడానికి వైద్య రికార్డులను తారుమారు చేసిన ప్రభుత్వ వైద్యులను కోర్టు తీవ్రంగా మండలించింది. గాయాల వివరాలను దాచినందుకు పోస్ట్మార్టం చేసిన డాక్టర్ జయకుమార్, ప్రభుత్వ ఆసుపత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీలతపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.సెప్టెంబర్ 25న మదురై జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జోసెఫ్ జాయ్ ఈ సంచలన తీర్పును ప్రకటించారు, ఇది రాష్ట్రంలో పోలీస్ కస్టడీ హింసపై ఆందోళనలను సృష్టించింది.

## వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో

# శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవములు ఐదవ రోజుకు చేరుకున్నాయి







వరంగల్,భద్రకాళి టెంపుల్/సెప్టెంబర్ 26(ఆకాంక్ష న్యూస్): ఐదవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం గంటలు 04-00లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించి అమ్మవారిని లలితా మహా త్రిపుర సుందరి గా అలంకరించడానికి ఆంగీకార ప్రార్ధన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని రాజరాజేశ్వరీ (లలిత) గా అలంకరించి పూజారాధనలు జరిపారు. మంత్ర దీక్ష తీసుకొనిన సాధకుడు మంత్రానుష్టానం చేస్తుండగా అమ్మవారు ఈ సాధకుడు ధనం కోసం అనుష్టానం చేస్తున్నాడేమో ఎందుకంటే ధనమూలమిదంజగత్ అని కదా అందుకోసం సాధకుడి అనుస్తనం వల్ల ప్రసన్నమైన అమ్మవారు సాధకుడికి అమితమైన ఐశ్వర్యాన్నిస్తుంది అనడానికి సంకేతంగా నిన్న అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించారు. ఐశ్వర్యం కోసమే సాధకుడి అనుష్టానం అంటే సాధన అక్కడికి ఆగిపోతుంది. కానీ అమ్మ ఐశ్వర్యం, బీదరికం గత జన్మలో చేసుకున్న పాపపుణ్యాల ఫలితంగా వస్తుంది, పోతుంది ఇవి ఏవి శాశ్వతం కావు. నాకు ఇహలోకంలో నీపాదాల మీద అచంచలమైన భక్తి, దేహాంతంలో ముక్తి ప్రసాదించమ్మా అని సాధకుడు కోరుతాడు. ముక్తి అనేది నూరు కోట్ల జన్మల పుణ్యం ఉ ంటే గాని దొరకదు అని వివేకచూడామణిలో శంకరాచార్యులవారు తెలిపారు. మరి ముక్తి అనే పదం మిథ్యయేనా! అన్న శంక కలుగుతుంది. అమ్మవారిని ముద్దుస్వామి దీక్షితులు తమ కృతులలో దయాతీతమోక్షప్రదచతురే అని కీర్తించారు. దాయకు అతీతమైన ఒక మార్ధవమైన గుణంతో ఆ జగన్మాత భక్తులకు ముక్తి కూడా ప్రసాదిస్తుంది అని దీని అర్ధం. అంతేగాక పంచదాశీ, షోడశీ, మంత్ర దీక్షలు తీసుకున్న వారికి మారు జన్మ వుండదు అని శాస్త్రం చెబుతోంది. కాబట్టి దానికి సంకేతంగా ఆ మంత్రాలకు అధిష్టాన దేవతయైన రాజరాజేశ్వరీ (లలిత)గా అలంకరించడంలోని నేపథ్యం. ఈ రోజు అమ్మవారికి స్కందమాతా క్రమం మరియు బొధాయనమహర్షి ప్రోక్త నవరాత్ర కాల్పాన్ని అనుసరించి దుమ్రహా క్రమంలోనూ పూజారాధనలు జరిపారు. ఉదయం పల్లకి సేవ, సాయంకాలం శేషవాహన సేవ జరిపారు. పల్లకి సేవలో అమ్మవారిని దర్శించిన భక్తులకు సమస్త భోగాలు కలుగుతాయి. శేషవాహనంపై సేవింపబడిన అమ్మవారి యోగసిద్ధి కులుగుతుందని ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు అయ్యగారు తెలిపారు. ఈ రోజు లలిత పంచమి పర్వదినం సందర్భంగా వరంగల్ పశ్చిమ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని శ్రీ లలితా మహాయాగ కార్యక్రమలో పాల్గొన్నారు. ఆలయానికివిచ్చేసిన %మీరూా% దంపతులకు ఆలయ ధర్మకర్తలు శ్రీయుతులు తలుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్ శ్రీమతి మోతుకూరి మయూరి శ్రీమతి గాండ్ల స్రవంతి, తొగరు క్రాంతి, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ మరియు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీమతి రామల సునీత, శ్రీ భద్రకాళి శేషులు ఘనంగా స్వాగతం పలికారు. పూజనంతరం మహదాశీర్వచనం జరిపి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. ఈ రోజు కార్యక్రమాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ దాస్యం వినయ భాస్కర్ రేవతి దంపతులు, వాగ్దేవి విద్యా సంస్థల అధినేతలు శ్రీ చందుపట్ల దేవేందర్ రెడ్డి- వాణిదేవి, వాహిని దేవి దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ కరణం ఫణి ప్రసాద్ కాంచన దంపతులు శ్రీ కామిశెట్టి ప్రకాష్ స్వాతి దంపతులు మరియు విష్ణు శ్రీ మర్రి ఐలయ్య దయాదేవి దంపతులు రోహిత్ అనంత్, శ్రీ నాగిలేటి యశ్వంత్- అపర్ణడెలిషా మరియు డాక్టర్ బి. వెంకటేశ్వర్లు-సునీత దంపతులు, డాక్టర్ బి.సనత్ కుమార్, కుమారి డాక్టర్ బి. వైష్ణవి మరియు మహా శ్రీ వెంకట నరసింహ సాల్వెంట్స్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేతలు శ్రీ కుందూరు రవీందర్ రెడ్డి సుకన్య దంపతులు భరత్ రెడ్డిలు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఉబయ దాతలకు పూజానంతరం అమ్మవారి శేషవస్త్రములు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు వీరా సంఖ్యలో దేవాలయానికి పోటెత్తారు. ఈరోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో ఎమ్మెల్సీ శ్రీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు. తదుపరి నవరాత్రులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేద పారాయణం మరియు మాన్యుసూక్త సహస్రావర్తన పురస్సర మారుతి యాగం, శత చండీ యాగం, మహారుద్ర యాగం, గణేశ యాగం, సుదర్శన యాగం, సౌరయాగం, మహాలక్ష్మి యాగం, దశమహావిద్య యాగం, దుర్గా యాగం, సరస్వతి యాగములు దాతలచే నిర్వహింపబడుతున్నాయి. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి. ఉదయం నుండి రాత్రి వరకు అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అశేష అన్నదానం భద్రకాళి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.

**రామల సునీత**
**కార్యనిర్వాహణాధికారి & సహాయ కమిషనర్,**
**శ్రీ భద్రకాళి దేవస్థానం, వరంగల్**

# జలదృశ్యం వద్ద బాపూజీ జయంతి పోస్టర్ ఆవిష్కరించిన బీసీ రాజ్యాధికార సమితి

### - తెలంగాణ సాధనకు జలదృశ్యం కేంద్ర బిందువు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్





హైదరాబాద్,సెప్టెంబర్ 26(ఆకాంక్ష న్యూస్): సబ్బండ వర్గాలకు (బిసి, ఎస్సీ, ఎస్టీ) లోకల్ బాడీ ఎన్నికల్లో 69 శాతం రేజర్వేషన్లు బాపూజీ ఆకాంక్షించిన సామాజిక తెలంగాణను ప్రతిభింభిస్తున్నాయి. ముఖ్య మంత్రి జలదృశ్యం వద్ద బాపూజీకి నివాళులు అర్పించి ఆయన ఆశయాలను సార్ధకం చేయాలి.దాసు సురేశ్ , వ్యవస్థాపక అధ్యక్షులు. బీసీ రాజ్యాధికార సమితి. సామాజిక తెలంగాణ స్వప్నికుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ జయంతి పోస్టర్ ను బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ నేతృత్వంలో గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు ఘనంగా ఆవిష్కరించారు.తెలంగాణ ముఖ్యమంత్రి బీసీ,ఎస్సీ, ఎస్టీలకు 69% రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పిస్తున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని , ఇది ముమ్మాటికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆలోచనలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. శనివారం ఉదయము ఎనిమిది గంటల నుండే అనేకమంది ప్రముఖులు జలదృశ్యానికి చేరుకోనున్నారని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామని దాసు సురేశ్ తెలిపారు.జైపాల్ రెడ్డి,రోశయ్య వంటి ప్రముఖుల విగ్రహా ఆవిష్కరణ చేసిన, ముఖ్యమంత్రి వారు అత్యంత అభిమానించే ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి జయంతి సందర్భంగా నివాళులర్పించి, లు స్థానిక సంస్థల్లో అట్టడుగు వర్గాలకు కేటాయించిన 69% రిజర్వేషన్లను బాపూజీ జయంతి సందర్భంగా జాతికి అంకితం చేయాలని కోరారు. బాపూజీ అభిమానులను, అన్ని రాజకీయ పార్టీల ప్రముఖులను, తెలంగాణ అమరవీరుల కుటుంబాలను, మేధావులను,కళాకారులను, మహిళ,విద్యార్థి నాయకులను 27న జలదృశ్యం వద్ద బాపూజీ జయంతి వేడుకలకు మీడియా ముఖంగా బీసీ రాజ్యాధికార సమితి కమిటీ సభ్యులు ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు పద్మావతి, మారేపల్లి లక్ష్మణ్, మంద వెంకటస్వామి, సిరిగంధం నాగరాజు, సురేష్, మదన్ యాదవ్ మాధవి, సాయి, జ్యోతి,లక్ష్మి, శారద తదితరులు పాల్గొన్నారు.



# గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం

జనగాం, రఘునాథపల్లి (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 26 : రఘునాథపల్లి మండల కేంద్రంలోని గోవర్ధనగిరి మర్రికుంట చెరువులో గుర్తుతెలియని మగశవం లభ్యమైంది. నలుపు రంగు చొక్కా, నలుపు రంగుపాయింట్, చామన ఛాయా రంగు కలిగిన వ్యక్తి వయసు సుమారు 40 నుంచి 45 సంవత్సరాల మధ్యలో ఉండి ఉండ వచ్చునని రఘునాథపల్లి పోలీస్ లు గుర్తించారు. ఎవరికైనా వ్యక్తి ఆచూకీ తెలిసి ఉంటే రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ 8712685211,8712685035నెంబర్ ల ని సంప్రదించగలరని ఎస్ ఐ డి. నరేష్ తెలిపారు.

# తెలంగాణ డీజీపీగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతులమీదుగా నియామక ఉత్తర్వులను అందుకున్న శివధర్ రెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్ 26(ఆకాంక్ష న్యూస్): 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి - నేపథ్యం . హైదరాబాద్ లో జన్మించిన శివధర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ (పెద్దతుండ్ల) గ్రామానికి చెందినవాడు. ప్రైమరీ స్కూల్ నుంచి ఉన్నత విద్య వరకు హైదరాబాద్ లో చదువుకున్న శివధర్ రెడ్డి. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్బీ పూర్తి చేసి కొంతకాలం అడ్వకేట్ గా చేసి తర్వాత సివిల్ సర్వీసెస్ క్లియర్ చేసి 1994 లో ఇండియన్ పోలీస్ సర్వీస్‌లోకి ప్రవేశం. విశాఖపట్నంలోని అనకాపల్లి, నర్సీపట్నం, చింతపల్లిలో పని చేసిన శివధర్ రెడ్డి. గ్రేహౌండ్స్ స్క్వాడ్రన్ కమాండర్ గా, బెల్లంపల్లి, ఆదిలాబాద్, నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు జిల్లాల ఎస్పీగా సేవలు. 2014-2016 మధ్యన తెలంగాణ రాష్ట్రానికి మొదటి ఇంటలిజెన్స్ చీఫ్ గా పనిచేసిన శివధర్ రెడ్డి. 2016 నయీం ఎన్కౌంటర్లో ఆపరేషన్ ను %జూశ్రీఖఅ% చేసిన శివధర్ రెడ్డి. ఐక్యరాజ్యసమితి శాంతిపరిరక్షక దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావో లో కూడ పని చేసిన శివధర్ రెడ్డి. నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు ఎస్పీగా పని చేస్తున్న సమయంలో అనేక సెన్సేషనల్ కేసులను పర్యవేక్షించిన శివధర్ రెడ్డి. 2007లో మక్కా మసీదులో బాంబు పేలుళ్లు, పోలీసు కాల్పుల లో 14 మంది చనిపోయిన సంఘటన తర్వాత హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపి గా శివధర్ రెడ్డిని నియమించిన ప్రభుత్వం. అత్యంత ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన ఆ సమయంలో రాత్రి పగలు శ్రమించి, అన్ని వర్గాల ప్రజలలో ధైర్యం నింపి శాంతి భద్రతలను సమర్ధంగా కాపాడిన శివధర్ రెడ్డి. విశాఖపట్నం పోలీస్ కమిషనర్ గా పనిచేసిన సమయంలో రోడ్ భద్రత కోసం క్యాంపెయిన్ నిర్వహణ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్ గా, డైరెక్టర్ గా పనిచేసిన శివధర్ రెడ్డి. పర్సనల్ వింగ్ లో ఐజి, అడిషనల్ డీజీ పని చేసిన శివధర్ రెడ్డి అడిషనల్ డీజీపీ రోడ్ సేఫ్టీ గాను అనుభవం. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇంటెలిజెన్స్ చీఫ్ గా మళ్ళీ శివధర్ రెడ్డి నియామకం ఆగస్టు 2024 లో డీజీపీగా ప్రమోషన్. గ్యాలంట్రీ మెడల్, పోలీస్ మెడల్, ప్రెసిడెంట్ మెడల్, ఐక్యరాజ్యసమితి మెడల్ సహా అనేక అవార్డులు అందుకున్న శివధర్ రెడ్డి.

# అంబేద్కర్ యువజన 49వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరుకండి

### - మండల అధ్యక్షులు మంగళపల్లిశ్రీనివాస్



భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి.(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 26.అంబేద్కర్ యువజన సంఘం (1033/77) యొక్క 49వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రేపు 27 శనివారం రోజున అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరుపబడు తాయని అందుకు అంబేద్కర్ వాదులు సామాజిక కార్యకర్తలు, విద్యావంతులు, మేధావులు పాత్రికేయ మిత్రులు ఉద్యోగులు వివిధ సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మహిళలు అందరూ కుల మతాలకు అతీతంగా రేపు ఉదయం 12గంటలకు అంబేద్కర్ సెంటర్లో హాజరై అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ తెలిపారు.

# ఆరోగ్యం



## బాబా రామ్‌దేవ్ చెప్పినట్లు చేస్తే..నెలలోనే కుండలాంటి పొట్ట కూడా కరిగి..నడుము నాజూగ్గా!

ఈ రోజుల్లో మనదేశంలో సగానికి పైగా ప్రజలను వేధిస్తున్న సమస్య ఊబకాయం. ముఖ్యంగా పొట్ట చుట్టూ పేరుకుపోయే కొవ్వు, ఒక పెద్ద సవాలుగా మారుతుంది. పొట్ట కొవ్వు కరిగించడం ఒక పెద్ద ప్రహసనంగా మారుతుంది. అయితే ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్ ఈ సమస్యకు అద్భుతమైన, సహజసిద్ధమైన పరిష్కారాలను తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా సూచించారు. ఆయన సూచించిన పద్ధతులు ఆచరిస్తే,కుండలాంటి పొట్టను కరిగించి, నాజూకైన నడుమును సొంతం చేసుకోవడం ఖాయం.

ప్రాణాయామంతో కొవ్వుకు చెక్

బాబా రావ్ుదేవ్ చెప్పేదాని ప్రకారం పొట్ట కొవ్వును తరిమికొట్టడంలో ప్రాణాయామం ఒక శక్తివంతమైన ఆయుధం. ముఖ్యంగా కపాల్ భాతి ప్రాణాయామం దీనికి అమోఘంగా పనిచేస్తుంది. ఈ ఆసనాన్ని ఎలా వేయాలంటే..సుఖాసనంలో లేదా పద్మాసనంలో కూర్చుని కళ్ళు మూసుకుని, నెమ్మదిగా శ్వాస పీల్చుకుని, వేగంగా, శక్తివంతంగా శ్వాసను బయటకు వదలాలి. శ్వాసను బయటకు వదిలినప్పుడు, పొట్ట లోపలికి వెళ్ళాలి. ఇది ఒక లయబద్ధమైన ప్రక్రియ. ప్రతిరోజూ కనీసం 15 నుండి 30 నిమిషాల పాటు కపాల్‌భాతి సాధన చేయాలి. ఈ ప్రక్రియలో పొట్ట కండరాలు చురుకుగా కదలడం వల్ల అక్కడ పేరుకుపోయిన కొవ్వు వేగంగా కరగడం మొదలవుతుంది. అంతర్గత అవయవాలకు చక్కటి మసాజ్ అంది, జీర్ణక్రియ మెరుగుపడుతుంది. జీవక్రియ రేటు పెరిగి, శరీరం ఎక్కువ కేలరీలను ఖర్చు చేస్తుంది. ముఖంలో తేజస్సు కూడా పెరుగుతుంది.

అగ్నిసార్ క్రియ

పొట్ట తగ్గించడంలో బాబా రామ్‌దేవ్ సూచించిన మరో అద్భుతమైన యోగ క్రియ అగ్నిసార్ క్రియ. దీనిని ఎలా చేయాలంటే వజ్రాసనంలో లేదా నిలబడి కొద్దిగా ముందుకు వంగి, చేతులను మోకాళ్లపై ఉంచి, పూర్తిగా శ్వాసను బయటకు వదిలేయాలి. ఇప్పుడు,పొట్టను వేగంగా లోపలికి, బయటకు కదిలించాలి. శ్వాస తీసుకోకుండా వీలైనన్ని సార్లు ఈ కదలికను చేయాలి. ఆ తర్వాత నెమ్మదిగా శ్వాస తీసుకోవాలి. దీనిని ఉదయం ఖాళీ కడుపుతో చేయడం వల్ల ఉత్తమ ఫలితాలుంటాయి. ఇది శరీరంలో జీర్ణశక్తి అనే అగ్నిని ప్రజ్వరిల్లజేస్తుంది. ఉదర కండరాలు ఉత్తేజితమై, కొవ్వు కణాలు విచ్ఛిన్నమవుతాయి. శరీరం నుండి విషపదార్థాలు బయటకు పంపబడతాయి. మలబద్ధకం వంటి సమస్యలు కూడా దూరమవుతాయి.ఆసనాలతో ఆకర్షణీయమైన శరీరాకృతి

ప్రాణాయామంతో పాటు కొన్ని యోగాసనాలు కూడా పొట్టను తగ్గించి, శరీరాన్ని తీర్చిదిద్దడంలో సహాయపడతాయని బాబా రాందేవ్ సూచించారు.

త్రికోణాసనం..నడుము భాగంలోని కొవ్వును, ప్రక్కల పేరుకుపోయిన కొవ్వును తగ్గించడానికి అద్భుతంగా పనిచేస్తుంది. వెన్నెముకకు కూడా మేలు చేస్తుంది. నౌకాసనం..పడవ ఆకారంలో శరీరాన్ని ఉంచే ఈ ఆసనం, పొత్తికడుపు కండరాలను బలోపేతం చేస్తుంది. క్రమం తప్పకుండా చేస్తే,పొట్ట చదునుగా మారుతుంది.

ఆహార నియమాలు బాబా రామ్‌దేవ్ యోగా ఎంత ముఖ్యమో, ఆహార నియంత్రణ కూడా అంతే కీలకమని తెలిపారు. వేపుళ్లు, నూనె పదార్థాలు, స్వీట్లు, చక్కెర అధికంగా ఉండే పానీయాలు, మైదాతో చేసినవి, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి వాటికి పూర్తిగా దూరంగా ఉండాలి. ఇవి కేవలం రుచిని మాత్రమే అందించి, శరీరానికి హానికరమైన కొవ్వులను, అనవసరమైన కేలరీలను అందిస్తాయి. వీటిని తినండి మొలకెత్తిన గింజలు, తాజా ఆకుకూరలు, పీచుపదార్థం ఎక్కువగా ఉండే కూరగాయలు బీన్స్, క్యారెట్, క్యాబేజీ వంటివి, జామ, బొప్పాయి, ఆపిల్ పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. ఇవి జీర్ణక్రియను సులభతరం చేసి ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న అనుభూతినిస్తాయి. యోగా, ఆహారంతో పాటు కొన్ని ఆయుర్వేద పదార్థాలు కూడా బరువు తగ్గడంలో సహకరిస్తాయని బాబా రామ్‌దేవ్ సూచిస్తారు. త్రిఫల చూర్ణం,తిప్పతీగ రసం,కలబంద రసం,ఉసిరి రసం,నిమ్మరసం-తేనె తీసుకోవడం మేలు చేస్తుందని తెలిపారు.

ఆరోగ్యకరమైన జీవనశైలి శరీర హార్మోన్లను అదుపులో ఉంచడానికి సమయానికి నిద్రపోవడం, మేల్కొనడం చాలా ముఖ్యం. ఒత్తిడి లేని జీవితం గడపడం వల్ల కూడా హార్మోన్ల సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుంది. యోగా, నిద్ర, మరియు ధ్యానం మానసిక ప్రశాంతతను అందిస్తాయి, ఇది బరువు తగ్గడానికి పరోక్షంగా సహాయపడుతుందని బాబా రాందేవ్ తెలిపారు. మీరు గనుక మీ కుండ బొడ్డును వదిలించుకోవాలనుకుంటే, కనీసం ఒక నెల పాటు ఈ పద్ధతులను నిరంతరం పాటించాలి.

## బలం, ఆరోగ్యం, రుచి.. ఒకే సున్నుండలో..ఇంట్లోనే ఈజీగా ఇలా చేసుకోండి






సున్నుండలు పేరు వింటేనే కొందరికి నోట్లో నీళ్లూరుతుంటాయి. తెలుగువారి సాంప్రదాయ పిండి వంటలలో సున్నుండలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. ముఖ్యంగా మినప సున్నుండలు కేవలం రుచికరమైనవే కాకుండా, ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఎన్నో ఏళ్లుగా మన పెద్దలు వీటిని పౌష్టికాహారంగా భావించి, పిల్లల ఎదుగుదలకు, బాలింతలకు, బలహీనంగా ఉన్నవారికి ఇచ్చేవారు. సున్నుండలను తయారుచేసుకోవడం చాలా ఈజీ. మీ ఇంట్లోనే సులభంగా మినప సున్నుండలు తయారుచేసుకోడానికి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి. కావలసిన పదార్థాలు -పొట్టు లేని మినపప్పు- 2 కప్పులు సుమారు 500 గ్రాములు -బెల్లం లేదా చక్కెర- 1.5 కప్పు -నెయ్యి - 1 కప్పు -యాలకుల పొడి - 1 టీస్పూన్ - జీడిపప్పు, బాదం పప్పు-2 టేబుల్ స్పూన్లు.

తయారీ విధానం -ముందుగా మినపప్పును ఒక మందపాటి గిన్నెలో లేదా కడాయిలో వేసి తక్కువ మంటపై బంగారు గోధుమ రంగులోకి మారే వరకు వేయించాలి. దీనికి సుమారు 10-15 నిమిషాలు పట్టవచ్చు. -వేయించిన మినపప్పును ఒక ప్లేట్‌లోకి తీసి పూర్తిగా చల్లారనివ్వాలి. -పూర్తిగా చల్లారిన మినపప్పును మిక్సీ గిన్నెలో వేసి మెత్తని పొడిలా చేసుకోవాలి. పిండి ఎంత మెత్తగా ఉంటే సున్నుండలు అంత రుచిగా ఉంటాయి. అవసరమైతే జల్లించుకోవచ్చు. -మిక్సీ పట్టిన మినపపిండిని ఒక పెద్ద గిన్నెలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఈ పిండిలో బెల్లం పొడిని లేదా చక్కెరను కలపాలి. బెల్లం అయితే ముందే దాన్ని సన్నగా తురుముకోవాలి లేదా మిక్సీలో పొడి చేసుకోవాలి. ఇందులోనే యాలకుల పొడిని కూడా కలిపి అంతా బాగా కలిసేలా చేతితో కలపాలి.

తర్వాత కరిగించిన నెయ్యిని కొద్దికొద్దిగా పిండిలో పోస్తూ కలపాలి. ఒకేసారి మొత్తం నెయ్యి పోయకూడదు. -పిండిని సున్నుండలు కట్టడానికి వీలయ్యేలా నెయ్యి పోస్తూ కలపాలి. -జీడిపప్పు, బాదం పప్పు ముక్కలు వేయాలనుకుంటే వాటిని నెయ్యిలో కొద్దిగా వేయించి ఇప్పుడు పిండిలో కలుపుకోవచ్చు. -పిండి మిశ్రమం గోరువెచ్చగా ఉన్నప్పుడే సున్నుండలు చుట్టడం ప్రారంభించాలి. పూర్తిగా చల్లారిపోతే గట్టిపడి కట్టడం కష్టం అవుతుంది. -చిన్న చిన్న ఉండలుగా తీసుకుని గుండ్రంగా, గట్టిగా సున్నుండలు చుట్టాలి. మీకు నచ్చిన సైజులో చేసుకోవచ్చు. -తయారుచేసిన సున్నుండలను గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేసుకోవాలి. ఇవి సుమారు 10-15 రోజుల వరకు ఫ్రెష్ గా ఉంటాయి.

## వందల ఏళ్ల నాటి చికెన్ రెసిపి..'దమ్ క ముర్గ్' ఒక్కసారి తింటే జన్మ ధన్యమే..ఎలా చేసుకోవాలంటే



భారతీయ వంటకాల గురించి మాట్లాడుకున్నప్పుడు ముఖ్యంగా మొఘలాయ్ వంటకాల గురించి ప్రస్తావన వచ్చినప్పుడు దమ్ ముర్గ్ పేరు వినిపించకుండా ఉండదు. ఈ వంటకం కేవలం ఒక ఆహార పదార్థం కాదు, అది చరిత్ర, సంస్కృతి, అద్భుతమైన రుచుల సమ్మేళనం."దమ్" అంటే పదానికి నెమ్మదిగా ఉడికించడం అని అర్థం, "ముర్గ్" అంటే 'కోడి'. పేరుకు తగ్గట్టే ఈ వంటకాన్ని చాలా తక్కువ మంటపై, గాలి చొరబడని పాత్రలో నెమ్మదిగా వండుతారు. ఈ పద్ధతి వల్ల కోడి మాంసం తన సహజ రసాలను నిలుపుకొని, సుగంధ ద్రవ్యాల రుచులను పూర్తిగా పీల్చుకుంటుంది. దీని ఫలితంగా కోడి మాంసం వెన్నలా మృదువుగా మారి ప్రతి ముక్కలోనూ సుగంధాల మత్తు నిండిపోతుంది.

దమ్ క ముర్గ్ తయారీకి కావాల్సిన పదార్థాలు -కోడి మాంసం: 1 కిలో -ఉల్లిపాయలు: 3-4 పెద్దవి -పెరుగు: 1 కప్పు -అల్లం-వెల్లుల్లి పేస్ట్: 2 టేబుల్ స్పూన్లు -పచ్చిమిర్చి: 3-4 -టమోటాలు: 2 -కొత్తిమీర: గుప్పెడు -పుదీనా: గుప్పెడు -నెయ్యి: 4-5 టేబుల్ స్పూన్లు -పసుపు: 1 టీస్పూన్ -కారం: 1-2 టీస్పూన్లు -ధనియాల పొడి: 2 టీస్పూన్లు -జీలకర్ర పొడి: 1 టీస్పూన్ -గరం మసాలా: 1 టీస్పూన్ -బిర్యానీ ఆకు: 2 -దాల్చిన చెక్క: 1 అంగుళం ముక్క -లవంగాలు: 4-5 -యాలకులు: 3-4 -నల్ల మిరియాలు: 1 టీస్పూన్ -జాజికాయ పొడి: 1/4 టీస్పూన్ -కుంకుమపువ్వు: కొన్ని -ఉప్పు: రుచికి సరిపడా.

దమ్ క ముర్గ్ తయారీ విధానం -చిన్న ముక్కలుగా కట్ చేసిన కోడి మాంసాన్ని శుభ్రం చేసి పెద్ద గిన్నెలో తీసుకోండి. దీనికి పెరుగు, అల్లం-వెల్లుల్లి పేస్ట్, పసుపు, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి, సగం గరం మసాలా, సగం తరిగిన కొత్తిమీర, పుదీనా, ఉప్పు వేసి బాగా కలపండి. కనీసం 1-2 గంటలు లేదా రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచండి. -ఒక మందపాటి అడుగున్న పాత్రలో నూనె లేదా నెయ్యి వేడి చేయండి. బిర్యానీ ఆకు, దాల్చిన చెక్క, లవంగాలు, యాలకులు వేసి సువాసన వచ్చేవరకు వేయించండి. తర్వాత సన్నగా తరిగిన ఉల్లిపాయలను వేసి, బంగారు రంగు వచ్చేవరకు బాగా వేయించండి. -వేగిన ఉల్లిపాయల్లో అల్లం వెల్లుల్లి పేస్ట్, పచ్చిమిర్చి వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించండి. కావాలనుకుంటే టమోటా పేస్ట్ వేసి ఆయిల్ పైకి తేలే వరకు ఉడికించండి. ఇప్పుడు మిగిలిన కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసి కలిపి 2-3 నిమిషాలు వేయించండి. -మారినేట్ చేసిన కోడి మాంసాన్ని ఈ మసాలాలో వేసి మీడియం మంటపై 5-7 నిమిషాలు వేయించండి. మాంసం రంగు మారే వరకు వేయించాలి. -పాత్ర అడుగున మాడకుండా, అవసరమైతే కొద్దిగా నీరు పోయండి. సాధారణంగా పెరుగులోని నీరు సరిపోతుంది. -పాత్రపై మూత పెట్టి దాని చుట్టూ పిండితో సీల్ చేయండి. దీనివల్ల ఆవిరి బయటకు పోకుండా లోపలే ఉంటుంది. -మంటను పూర్తిగా తగ్గించి 30-45 నిమిషాలు దమ్ చేయండి. చివర్లో మూతతీసి వేడి పాలలో నానబెట్టిన కుంకుమపువ్వు, జాజికాయ పొడి, మిగిలిన గరం మసాలా, కొత్తిమీర, పుదీనా వేసి కలపండి. అంతే దీనిని వేడి వేడి దమ్ ముర్గ్ రెడీ. రోటీలు, నాన్, పరాఠా లేదా జీరా రైస్ తో కలిపి తింటే అదిరిపోతుంది.

## ఉదయాన్నే ఆరోగ్యంగా 'జొన్న ఇడ్లీ'...



జొన్న ఇడ్లీ తయారీకి కావల సిన పదార్థాలు జొన్నలు - 2 కప్పులు మినపప్పు-1 కప్పు అటు కులు (పల్చటివి) - 1/4 కప్పు (లేదా ఉడికించిన అన్నం - 1/4 కప్పు) మెంతులు - 1 టీస్పూన్ ఉప్పు - రుచికి సరిపడా నూనె - ఇడ్లీ ప్లేట్లకు అంటించడానికి జొన్న ఇడ్లీ తయారీ విధానం - జొన్న ఇడ్లీ తయారీ కోసం ముందుగా ఒక గిన్నెలో జొన్నలను శుభ్రంగా కడిగి, 4-6 గంటల పాటు లేదా రాత్రంతా నానబెట్టాలి. -మరో గిన్నెలో మినపప్పు, మెంతులను శుభ్రంగా కడిగి 4-6 గంటల పాటు లేదా రాత్రంతా నానబెట్టాలి. -అటుకులను విడిగా 15-20 నిమిషాలు నానబెట్టాలి. అటుకులకు బదులుగా ఉడికించిన అన్నం వాడుతున్నట్లయితే అన్నాన్ని నానబెట్టనవసరం లేదు. -నానబెట్టిన మినపప్పు, మెంతులను తగినంత నీటిని కలుపుతూ మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. పిండి మరీ గట్టిగా ఉండకూడదు, మరీ పల్చగా ఉండకూడదు. మధ్యస్థంగా ఉండాలి. రుబ్బిన పిండిని ఒక పెద్ద గిన్నెలోకి తీసుకోవాలి. -తర్వాత నానబెట్టిన జొన్నలను కొద్ది కొద్దిగా నీటిని కలుపుతూ రుబ్బాలి. జొన్న పిండి మినపప్పు పిండి అంత మెత్తగా రుబ్బనవసరం లేదు. కొద్దిగా రవ్వ రవ్వగా ఉన్నా పర్వాలేదు. -నానబెట్టిన అటుకులను లేదా ఉడికించిన అన్నాన్ని కూడా జొన్న పిండితో కలిపి రుబ్బవచ్చు లేదా విడిగా రుబ్బి కలుపుకోవచ్చు. -ఇప్పుడు రుబ్బిన జొన్న పిండి, మినపప్పు పిండి, అటుకుల పిండి (అన్నం పిండి) అన్నింటినీ ఒక పెద్ద గిన్నెలో వేసి బాగా కలపాలి. -కలిపిన పిండిని 8-12 గంటల పాటు లేదా రాత్రంతా వెచ్చని ప్రదేశంలో పులియబెట్టాలి. పిండి పులిసిన తర్వాత, అది కొద్దిగా ఉబ్బి, తేలికగా మారుతుంది. -పిండి పులిసిన తర్వాత రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. ఉప్పును ముందుగానే వేయకూడదు. ఎందుకంటే అది పిండి పులియడాన్ని అడ్డుకోవచ్చు. -తర్వాత ఇడ్లీ స్టాండ్ ప్లేట్లను నూనెతో లేదా నెయ్యితో గ్రీజు చేయాలి. ఇడ్లీ స్టాండ్ పాత్రలో తగినంత నీరు పోసి వేడి చేయాలి. -ఇడ్లీ ప్లేట్లలో పిండిని స్పూన్‌తో వేయాలి. ప్లేట్లలో పిండిని మరీ నిండుగా వేయకూడదు, ఎందుకంటే అవి ఉడికేటప్పుడు ఉబ్బుతాయి.-పిండి నింపిన ఇడ్లీ ప్లేట్లను ఇడ్లీ స్టాండ్‌లో అమర్చి, స్టాండ్ ను ఇడ్లీ పాత్రలోఉంచాలి.మూత పెట్టి మీడియం మంట మీద 10-15 నిమిషాలు ఆవిరిలో ఉడికించాలి. -ఇడ్లీలు ఉడికిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి, 2-3 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత ఇడ్లీ స్టాండ్‌ను బయటకు తీసి ఒక స్పూన్ లేదా చాకు సహాయంతో ఇడ్లీలను జాగ్రత్తగా తీయాలి. -వేడి వేడి జొన్న ఇడ్లీలను పల్లి చట్నీ, కొబ్బరిచట్నీ,సాంబార్ లేదా మీకు ఇష్టమైన ఏదైనా చట్నీ లేదా కూరతో ఆస్వాదించవచ్చు.

# పొలిటికల్ పవర్ సినిమా న్యూస్



# బేబీ బంప్ ఫోటోలతో ఆకట్టుకుంటున్న పార్వతీ మెల్టన్..



వెన్నెల మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన పార్వతి మెల్టన్ జల్సా మూవీతో పేరు తెచ్చుకుంది.. ఎందుకంటే కొంతమంది హీరోయిన్లు ఎన్ని సినిమాలు చేసినా కూడా రాని గుర్తింపు ఒకే ఒక్క సినిమాతో వస్తుంది. అలా పార్వతి మెల్టన్ కి కూడా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో చేసిన జల్సా మూవీ తో గుర్తింపు లభించింది. వెన్నెల మూవీ తర్వాత గేమ్, అల్లరే అల్లరి,మధుమాసం వంటి సినిమాల్లో చేసింది. ఆ తర్వాత చేసిన జల్సా మూవీ ఈ హీరోయిన్ కి పేరు తెచ్చి పెట్టినప్పటికీ హీరోయిన్ గా అవకాశాలు మాత్రం రాలేదు. ఎందుకంటే జల్సా మూవీలో మెయిన్ హీరోయిన్ గా ఇలియానా నటించగా..సెకండ్ హీరోయిన్ గా పార్వతి మెల్టన్ కనిపించింది. అందుకే ఈ హీరోయిన్ కి సైడ్ రోల్స్ తప్ప మెయిన్ హీరోయిన్ అవకాశాలు రాలేదు. ఆ తర్వాత మహేష్ బాబు దూకుడు, బాలకృష్ణ శ్రీమన్నారాయణ వంటి సినిమాల్లో ఐటెం సాంగ్స్ చేసి అదరగొట్టేసింది. ఆ తర్వాత ఇండస్ట్రీకి దూరమైంది.అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ పెళ్లయిన 13 ఏళ్లకు తల్లి కాబోతున్నాను అనే గుడ్ న్యూస్ ని ఈ మధ్యనే అభిమానులతో పంచుకుంది.. పార్వతి మెల్టన్ కి 2012లో వివాహం జరిగింది. అమెరికాలో స్థిరపడిన ఓ బిజినెస్ మ్యాన్ ని పెళ్లి చేసుకున్న ఈ ముద్దుగుమ్మకి పెళ్లయిన చాలా సంవత్సరాల వరకు పిల్లలు కలగలేదు. దాంతో పెళ్లైన 13 ఏళ్లకు తల్లి కాబోతున్నాను అనే ఆనందాన్ని అభిమానులతో పంచుకుంది. అలా చాలా సంవత్సరాలు పిల్లల కోసం వెయిట్ చేసిన పార్వతి మెల్టన్ ఫైనల్ గా 2025లో ప్రెగ్నెంట్ అవ్వడంతో ఆమెలో ఉన్న ఆనందం అంతా ఇంతా కాదు. ప్రెగ్నెంట్ అయ్యాక చాలామంది బేబీ బంప్ కు సంబంధించి మెటర్నటీ ఫోటోషూట్ ని చేయించుకోవడం ఈమధ్య ట్రెండ్ గా మారిన సంగతి మనకు తెలిసిందే.అలా ఈ హీరోయిన్ కూడా తన బేబీ బంప్ ఫోటోలను తీయించుకుంటూ తెగ సంబరపడిపోతుంది. ఈ మధ్యనే బేబీ బంప్ ఫోటోషూట్ చేయించుకున్న పార్వతి మెల్టన్ తాజాగా మరోసారి బంప్ తో ఉన్న ఫోటో షూట్ చేయించుకుంది... వైట్ కలర్ డ్రెస్ లో పార్వతి మెల్టన్ బేబీ బంప్ ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. ప్రస్తుతం ఈ హీరోయిన్ కి సంబంధించిన బేబీ బంప్ ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

# కాంతార1 కోసం రిషబ్ భారీ ప్లాన్



సినీ ఇండస్ట్రీలో ఎంతో మంది నటీనటులు పలు విషయాల్లో చాలా డెడికేషన్ తో ఉంటూంటారు. డైట్ దగ్గర నుంచి, వర్కవుట్ వరకు ప్రతీ విషయంలోనూ ఎంతో కేర్ తీసుకుంటారు. కొన్ని రకాల సినిమాలు చేసేటప్పుడు దాని కోసం తమ ఆహారపు అలవాట్లను కూడా మార్చుకుంటారు. ఇప్పుడు కన్నడ నటుడు రిషబ్ శెట్టి కూడా అలానే చేశారు. కన్నడ నుంచి రాబోతున్న భారీ సినిమాల్లో కాంతార: చాప్టర్1 కూడా ఒకటి. కన్నడ నటుడు, డైరెక్టర్ రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా కాంతార మూవీకి ప్రీక్వెల్ గా తెరకెక్కింది. రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటించిన ఈ సినిమాను హొంబలే ఫిల్మ్స్ భారీ బడ్జెట్ తో నిర్మించగా, కాంతార చాప్టర్1 అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను వేగవంతం చేసింది. అందులో భాగంగానే రీసెంట్ గా ట్రైలర్ ను రిలీజ్ చేయగా, ఆడియన్స్ నుంచి ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటున్న రిషబ్ శెట్టి కాంతార చాప్టర్1 గురించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను షేర్ చేసుకున్నారు. అందులో భాగంగానే కాంతార క్లైమాక్స్ కంటే ఈ సినిమా క్లైమాక్స్ మరింత పవర్‌ఫుల్ గా ఉంటుందని ఆయన వెల్లడించారు. కాంతార1లోని ఓ స్పెషల్ సీన్ లైఫ్ లాంగ్ గుర్తుండిపోతుందని, భాషతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్కరూ ఆ సీన్ గురించి మాట్లాడతారని, డైరెక్టర్లు, నిర్మాతలు, టెక్నికల్ టీమ్ అంతా దాన్ని ఇన్స్పిరేషన్ గా తీసుకుంటారని ఊరిస్తున్నారు రిషబ్. ఆయన చెప్తున్న దాన్ని బట్టి చూస్తుంటే కాంతార చాప్టర్1లో రిషబ్ ఏదో గట్టిగానే ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. ఈ మూవీలో దేవుడికి సంబంధించిన సీన్స్ ను చేసేటప్పుడు తాను కొన్ని కఠిన నియమాలను కూడా పాటించినట్టు రిషబ్ శెట్టి చెప్పుకొచ్చారు. ఆ టైమ్ లో చెప్పులు వేసుకోకుండా, ఎలాంటి మాంసాహారాన్ని ముట్టుకోకుండా ఉన్నానని, తనకు దేవునిపై నమ్మకమెక్కువని, అలా అని వేరే వారిని ఈ విషయంలో ఒత్తిడి చేయనని, ఎవరి ఇష్టం వారికుంటుందని, ఎవరి నమ్మకం వారిదని ఆయన అన్నారు.

# చీర కట్టులో బంగారు రాశి



తెలుగు ప్రేక్షకులకు 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. టాలీవుడ్‌తో పాటు కోలీవుడ్‌లోనూ సినిమాలు చేసిన ఈమె ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ బిజీ బిజీగా ఉంది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూనే ఉన్నాం. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. అందాల రాశి అంటూ అభిమానులతో పిలిపించుకుంటున్న రాశి ఖన్నా త్వరలో తెలుగు ప్రేక్షకుల ముందుకు తెలుసు కదా, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ రెండు సినిమాలు విడుదల తర్వాత రాశి ఖన్నా టాలీవుడ్‌లో మరింత బిజీ కావడం ఖాయం అంటూ సినీ విశ్లేషకులతో పాటు, ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. హిందీ సినిమా మద్రాస్ కేఫ్‌లో సహాయ పాత్రను చేసిన రాశి ఖన్నా తెలుగులో మనం సినిమాలోనూ చిన్న పాత్రలో మెరిసింది. ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాన్ని సొంతం చేసుకున్న కారణంగా వరుసగా ఆఫర్లు వచ్చాయి. తెలుగులో ఈమె మొదటి సినిమాతోనే కమర్షియల్‌గా హిట్‌ను సొంతం చేసుకుంది. దాంతో ఈమెకు మంచి ఆఫర్లు వచ్చాయి. కెరీర్ ఆరంభంలో కాస్త ఎక్కువ బరువు ఉన్న ఈమె ఆ తర్వాత బరువు తగ్గుతూ వచ్చింది. ఆకట్టుకునే అందంతో పాటు, ఫిజిక్ పరంగా స్లిమ్‌గా ఉండటం వల్ల అందరి దృష్టిని ఆకర్షించింది. రాశి ఖన్నా ఒకానొక సమయంలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా యంగ్ హీరోలతో బ్యాక్ టు బ్యాక్ నటించి మెప్పించింది. సౌత్ తో పాటు బాలీవుడ్‌లోనూ అప్పుడప్పుడు సినిమాలు చేయడం ద్వారా అక్కడ కూడా మంచి గుర్తింపు దక్కించుకున్న రాశి ఖన్నా భవిష్యత్తులో మరిన్ని సినిమాలు చేయడం ఖాయం. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 11.7 మిలియన్‌ల ఫాలోవర్స్ ఉన్న ఈ అమ్మడు ఏ ఫోటో షేర్ చేసినా క్షణాల్లో వైరల్ కావడం మనం చూస్తూ ఉంటాం. ప్రతి ఫోటోను లక్షల మంది లైక్ చేస్తూ ఉంటారు. సాధారణంగానే రాశి ఖన్నా ఫోటోలకు ఇన్‌స్టాగ్రామ్‌లో మంచి ఫాలోయింగ్ ఉంటుంది. అలాంటిది అందాల ఆరబోత ఫోటోలు, చీర కట్టు ఫోటోలు షేర్ చేస్తే అభిమానులు ఊరికే ఉంటారా... ఖచ్చితంగా ఆ ఫోటోలను తెగ షేర్ చేయడంతో పాటు, లైక్ చేయడం, కామెంట్ చేయడం మనం చూస్తూ ఉంటాం. రాశి ఖన్నా అందాల ఆరబోత ఫోటోలు వరుసగా సోషల్ మీడియాను షేక్ చేస్తూ ఉంటాయి. ఈసారి చీర కట్టు ఫోటోల కారణంగా రాశి ఖన్నా వార్తల్లో నిలిచింది. బంగారు వర్ణంలో ఉన్న రాశి ఖన్నా ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. చీర కట్టిన రాశి ఖన్నా పెద్దగా షో చేయకున్నా కూడా వైరల్ అవుతోంది. ఢిల్లీకి చెందిన రాశి ఖన్నా 1990లో జన్మించింది. ఢిల్లీలోని సెయింట్ మార్క్స్ సీనియర్ సెకండరీ పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించిన రాశి ఖన్నా తర్వాత ఢిల్లీలోని లేడీ శ్రీరామ్ కాలేజీలో ఆంగ్లంలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ లో ఆనర్స్‌లో పట్టా సాధించింది. ఢిల్లీ నుంచి ముంబైకి మోడలింగ్ కోసం వెళ్లిన రాశి ఖన్నా మెల్ల మెల్లగా సినిమా ఇండస్ట్రీలో రాణించడం మొదలు పెట్టింది. ప్రస్తుతం ముంబైలో ఉంటున్న ఈమె బాలీవుడ్‌లో మరిన్ని సినిమాలు చేయాలని ఆశ పడుతోంది.

# ఆ టాలీవుడ్ హీరో వల్లే సాధ్యం.. డాన్స్ పెర్ఫార్మన్స్‌పై తమన్నా కామెంట్స్!

అల్లు అర్జున్ ని డాన్స్ లో బీట్ చేసేవారు ఎవరు లేరు అంటారు ఆయన అభిమానులు. అల్లు అర్జున్ డాన్స్ మూమెంట్స్ ప్రతి ఒక్క సినిమాలో చాలా అద్భుతంగా ఉంటాయి. ఎంతోమంది ఈయన డ్యాన్స్ చూసే అభిమానులుగా మారతారు.అయితే అలాంటి అల్లు అర్జున్ కారణంగానే తాను కూడా డ్యాన్స్ లో పర్ఫెక్షన్ నేర్చుకున్నాను అంటోంది ఓ హీరోయిన్. ఆమె ఎవరో కాదు తమన్నా.. రీసెంట్ గా తమన్నా పలు సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేస్తూ తన డాన్స్ తో ఆకట్టుకుంటుంది. అయితే తనకి డ్యాన్స్ ఇంత పర్ఫెక్ట్ గా రావడానికి కారణం అల్లు అర్జున్ అంటూ తాజా ఇంటర్వ్యూలో బయటపెట్టింది. తమన్నా ఇటీవల తాను నటించిన 'డు యూ వన్నా పార్ట్నర్' అనే వెబ్ సిరీస్ ప్రమోషన్స్ లో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "నేను అల్లు అర్జున్ కారణంగానే డాన్స్ లో ఉండే నైపుణ్యాలను నేర్చుకున్నాను. బద్రీనాథ్ సినిమా చేసే సమయంలో అల్లు అర్జున్ నన్ను చాలా ఎంకరేజ్ చేశాడు. ఆయన నుండే నేను డాన్స్ పర్ఫెక్షన్ నేర్చుకున్నాను. అల్లు అర్జున్ ఇచ్చిన సలహా.. డ్యాన్స్ ను మెరుగుపరచడంలో సహాయపడింది. అందుకే సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేయడానికి కూడా ఒప్పుకుంటున్నాను" అంటూ తెలియజేసింది. అలా అల్లు అర్జున్ కారణంగా డాన్స్ లో ఉండే పర్ఫెక్షన్ నేర్చుకున్న తమన్నా.. ఇలా ఎన్నో సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేస్తూ అలరిస్తోంది. ముఖ్యంగా చాలామంది తమన్నా అభిమానులు ఆమెని సినిమాలో కీ రోల్ లో చూడడం కంటే.. సినిమాలో స్పెషల్ సాంగ్ లో చూడడానికే ఇష్టపడుతున్నారు. అందుకే చాలామంది దర్శక నిర్మాతలు కూడా ఫ్యాన్స్ కోరిక మేరకు తమన్నాని ఎక్కువగా స్పెషల్ సాంగ్స్ లో తీసుకుంటున్నారు. అలా రీసెంట్గా బాలీవుడ్ లో వచ్చిన స్త్రీ 2 మూవీలో "ఆజ్ కీ రాత్" పాటతో సంచలనం సృష్టించడమే కాకుండా తాజా గా షారుక్ ఖాన్ తనయుడు తీసిన వెబ్ సిరీస్ లో "గఫూర్" అనే స్పెషల్ సాంగ్ తో అందరినీ ఆకట్టు కుంది. అలాగే కోలీవుడ్లో రజినీకాంత్ నటించిన జైలర్ మూవీలో "నువ్వు కావాల య్యా" అనే పాటతో సౌత్ ఇండస్ట్రీని షేక్ చేసింది తమన్నా. అలా తన డ్యాన్స్ స్టెప్పులతో అందరినీ అలరిస్తూ వరుస ఆఫర్స్ అందుకుంటుంది.



Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com